నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
బుధవారం | డిసెంబర్ 18. 2024 | www.navatelangana.com

కస్తూర్బా పాఠశాల ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ -నవాబ్ పేట



మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల కళాశాలను డీఈఓ ప్రవీణ్‌కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థు నులకు ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజ నాన్ని పరిశీలించి వారితో కలిసి సహ పంక్తి భోజనం చేశారు. వంట గదిలో ఉన్న కూరగా యలను సరు కులను పరిశీ లించి వంట నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు.నాణ్యమైన భోజనం అందిం చాలని వార్డెన్ కు తెలిపారు.విద్యార్థునులకు చలికాలం కావడంతో బెడ్ షీట్ లు పంపిణీ చేశారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మెకు సీఐటీయూ మద్దతు

నవ తెలంగాణ-మహబూబ్ నగర్



సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు మంగళవారం 8రోజు సమ్మె కొనసాగుతున్న ప్రభుత్వ నిమ్మక నిరత్తినట్లు వివరిస్తుందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి అన్నారు. సమ్మె శిబిరాన్ని సందర్శించి సీఐటీయూ జిల్లా పక్షాన సంపూర్ణ మద్దతు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని పలు చేయాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. పే స్కేల్ నిర్ణయించాలని, ప్రమాదా బీమా అమలు చేయాలని, ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సమ్మెను ఉధృతం చేసి పోరాడాలన్నారు. ఆ పోరాటానికి సీఐటీయూ అన్ని విధాలా సహకరిస్తుందన్నారు.ఇందులో సీఐటీయూ జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్, టౌన్ కన్వీనర్ రాజ్ కుమార్,జిలాని మద్దతుగా తెలిపారు. ఇందులో సమగ్ర శిక్ష ఉద్యోగ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొన్నారు.

ముసాయిదా ఓటర్ల తుది జాబితాను విడుదల

నవతెలంగాణ- నవాబ్ పేట



రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాను సారం మంగళవారం మండల కేంద్రములోని ఎంపీడీవో కార్యాల యంలో 54 గ్రామ పంచా యతీలకు సంబం ధించిన ముసా యిదా పోలింగ్ కేంద్రాల తుది జాబితాలను ప్రకటించటం జరిగిం దని ఎంపీడీవో జయరాం నాయక్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని 54 గ్రామ పంచాయతీల యొక్క పోలింగ్ కేంద్రాల ముసాయిదా తుది జాబితాలను మండల పరిషత్ కార్యాలయం నందు కూడా ప్రకటించామన్నారు.కార్యక్రమంలో ఎంపీఓ బద్రునాయక్ సూపరింటెండెంట్ గోవింద రెడ్డి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక


నవతెలంగాణ- నవాబ్‌పేట



ఇందిరమ్మ ఇండ్లను పేద బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు మొదటి విడతగా లబ్దిదారులను గుర్తించి అర్హులైన వారికి ఎంపిక చేసి పంపిస్తామని మండల పరిధి లోని కిష్టంపల్లి,మరికల్ గ్రామా లల్లో లబ్దిదారుల స్థలాలను మంగళవారం ఎంపీడీవో జయరాం నాయక్ ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను గుర్తించి అన్‌లైన్‌లో నమోదు చేసే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం చేపట్టిన సర్వే ఇళ్ల స్థలాల కేటాయింపు విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లబ్దిదారులు తదితరులు ఉన్నారు.

క్రిస్టియన్ మైనారిటీ పట్టణ అధ్యక్షులు గా సామ్యుల్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ పట్టణ కాంగ్రెస్ విభాగం క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులుగా దాసరి సామ్యుల్ నియమి తులయ్యారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దేవర కద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. సామ్యూల్ కు నియామక పత్రాన్ని మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ అందజేశారు. పట్టణంలో క్రిస్టియన్ మైనార్టీ విభాగాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘు యాదవ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్‌గా జడ్చర్ల..మండలంగా కొల్లూరు

- ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో కోరిన అనిరుధ్ రెడ్డి
- పరిశీలిస్తామని హామీనిచ్చిన మంత్రి పొంగులేటి

నవతెలంగాణ- జడ్చర్ల



జడ్చర్ల కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ను ఏర్పాటు చేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గత ఎమ్మెల్యే జడ్చర్లను రెవెన్యూ డివిజన్ గా చేస్తామని ప్రతిసారి ఎన్నికల్లో హామీ ఇచ్చి ఎన్నికల తర్వాత తన హామీ నిలబెట్టుకోలేదని విమ ర్శించారు. రాష్ట్రంలో కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త మండలాల ఏర్పాటుపై మంగళవారం అసెంబ్లీలో జరిగిన చర్చలో అనిరుధ్ రెడ్డి కూడా మాట్లాడారు. జడ్చర్ల రెవెన్యూ డివిజన్ చేయాలని స్థానిక ప్రజలు ఎప్పటి నుంచో ఆందోళనలు, నిరసనలు చేస్తున్నారని చెప్పారు. ఇదివరకు ఉన్న ఎమ్మెల్యే కూడా జడ్చర్లను రెవెన్యూ డివిజన్ గా చేయిస్తామని హామీ ఇచ్చినా మాట నిలుపుకోలేదన్నారు. తెలంగాణా రాష్ట్రంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మోస్ట్ హ్యాపెనింగ్ ప్లేస్ జడ్చర్ల అని పేర్కొన్నారు. రెవెన్యూ డివిజన్ గా చేయడానికి జడ్చర్లకు అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. జడ్చర్ల రెవెన్యూ డివిజన్ తో పాటుగా కొల్లూరును కొత్త మండలంగా చేయాలని కూడా అనిరుధ్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. దీనిపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమాధానమిస్తూ, గత ప్రభుత్వ హయాంలో కొత్తగా ఏర్పాటు చేసిన రెవెన్యూ డివిజన్లు, మండలాల్లో ఇప్పటి వరకూ అవసరమైన సిబ్బంది సౌకర్యాలను ఏర్పాటు చేయలేదని తెలిపారు. అయితే శాసనసభ్యులు కోరిన రెవెన్యూ డివిజన్లు, మండలాలు ఏర్పాటు విషయంగా అధికారుల నుంచి నివేదికలు తెప్పించుకొని, వాటిని ఏర్పాటు చేయడానికి ఫీజుబులిటీ ఉన్న పక్షంలో ఎలాంటి భేషజాలకు పోకుండా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

యూటీఎఫ్ జిల్లా జిల్లా కమిటి సభ్యులుగా ఏడుగురికి చోటు



మహబూబ్‌నగర్ : ఈనెల 14,15 తేదీలలో జడ్చర్లలో జరిగిన జిల్లా మహా సభలలో మహబూబ్ నగర్ అర్బన్ మండ లం నుండి జిల్లా కమిటి సభ్యులుగా. కిష్టయ్య. హేమంత్ కుమార్, చంద్రయ్య, కథ లయ ,రేవతి, షకీల్,జిల్లా కమిటి సభ్యులుగా ఎన్నిక అయినట్టుగా మండల అధ్యక్షులు. హేమంత్ కుమార్ తెలిపారు.

అసెంబ్లీలో జడ్చర్ల జనం కోసం గళం ఎత్తిన జనంపల్లి



జడ్చర్ల : అసెంబ్లీలో జడ్చర్ల జనం కోసం గళం ఎత్తిన జనంపల్లి అనిరుద్ రెడ్డి. కాంగ్రెస్ యువ నాయకులు పెద్ది బాలక్రిష్ణ మాట్లాడుతూ. గత కొన్ని ఏళ్ళుగా పెండింగ్ లో వున్న జడ్చర్ల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తన వాణిని అసెంబ్లీ లో వినిపించారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం జడ్చర్ల కు వున్న అర్హతలు,మౌలిక వసతులు,భౌగోళిక స్వరూపం వివరించిన తీరు అద్భుతం.కొత్త మండలాలు, రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం జరిగిన చర్చలో ఎమ్మెల్యే అనిరుధ్ పాల్గొని జడ్చర్ల ప్రజల చిరకాల స్వప్నం రెవెన్యూ డివిజన్ ఏర్పాటును ఆకాంక్షించారు. రాష్ట్రంలో మోస్ట్ హ్యాపేనింగ్ ప్లేస్ జడ్చర్ల అని పేర్కొనడం గమనార్హం. దీనిపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అధికారుల నుంచి నివేదికలు తెప్పించుకుని ఎలిజిబులిటీ వుంటే ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో ఒక అడుగు ముందుకు పడినట్లయిందన్నారు.

పెట్రోల్ పోసుకొని విద్యార్థి ఆత్మహత్య

నవతెలంగాణ-మిడ్జిల్

పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకోవడంతో తీవ్ర గాయాలయి మృతి చెందిన సంఘటన మండలంలోని దోనూరు గ్రామంలో సాయ ంత్రం చోటుచేసుకున్నది. ఎస్సై శివ నాగేశ్వరరావు నాయుడు తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని దోనూర్ గ్రామానికి చెందిన శ్రీలత (17). జడ్చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నది. మంగళవారం సాయంత్రం మూడు గంటల సమయంలో ఇంట్లో పెట్రోల్ పోసుకొని ఆత్మ హత్య చేసుకోడానికి ప్రయత్నం చేయగా చుట్టుపక్కన వారు వెంటనే ఆంబ్యులెన్స్ లో మహబూబుబ్‌నగర్ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలి ంచారు. చికిత్స పొందుతూ శ్రీలత మృతి చెందినట్లు ఆయన తెలిపారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



- సంక్రాంతి తర్వాత సంక్షేమ వరద
- రైతు భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ
- అసెంబ్లీలో వెలువడుతున్న ప్రకటనలు
- ఆనంద పడుతున్న జిల్లా ప్రజలు

ఆశల పల్లకిలో..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలతో జిల్లా ప్రజలలో ఆశలు రేకెత్తిస్తున్నాయి.ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రైతు భరోసా పథకం సంక్రాంతి నుంచి అమలు చేస్తామని మంత్రిమండలి సమావేశం నిర్ణయి ంచింది.ఇదివరకే ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేసుకొని సంక్రాంతి తర్వాత నిర్మాణం చేపడతామని ప్రకటించింది. 10 సంవత్సరాలుగా రేషన్ కార్డుకు నోచుకోని అనేక మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు ఇస్తామని చేప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలలో సంక్షేమ పథకాలపై నిర్దిష్టమైన పకటన వస్తే అనేకమంది లబ్ధిదారులకు ఊరట కలుగుతుంది.

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజల కాలంలో బీఆర్ఎస్ తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు కొంతమేరకు ఊరట కలిగినా ఇంకా అనేకమందికి పథకాలు అందాల్సింది. ముఖ్యంగా గత ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వలేకపోయింది. ఈ ప్రభుత్వమైనా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేక ఉపాధి కల్పిస్తే యువతలో ఉత్సాహం కలుగుతున్నది. కాంగ్రెస్ ఏర్పడి సంవ త్సరం పూర్తి అయిన సంక్షేమ పథకాలు అమలు జరిగాయి. ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లాలో పదేళ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు అయిన జారీ చేయలేదు. దీనివల్ల వేలాదిమంది నిరుపేదలు సంక్షేమ పథకాలకు దూరమయ్యారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రెండు లక్షల కుటుంబాలకు పైగా రేషన్ కార్డులు ఇవ్వాల్సింది. సంక్రాంతి తర్వాత రేషన్ కార్డులను అర్హులకు అందజేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయడంతో నిరుపేదలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇద్దరమ్మా ఇండ్ల కోసం ప్రజా సర్వేలో లక్షలాదిమంది నిరుపేదలు దరఖాస్తు చేసుకున్నారు. మహబూబ్నగర్లోని 35 వేల మంది నాగర్ కర్నూల్ లో 53,000 మంది వనపర్తి లో 25000 గద్వాల్ లో 18,000 మంది నారాయణపేటలో 21 వేల మంది ఇద్దరమ్మాయిల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటికే పలు దఫా లుగా సర్వే చేసి నిరుపేదలను గుర్తించారు.సంక్రాంతి నుంచి రైతు భరోసా కార్యక్రమం మొదలుపెడతామని ప్రభుత్వం ప్రకటించడంతో రైతుల్లో సంతోషాలు యుద్ధం అవుతున్నాయి.

అసెంబ్లీలో ప్రకటన కోసం

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో సంక్షేమ పథకాల అమలు ప్రకటన చేస్తుందని ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఇప్పటికే కొన్ని సంక్షేమ పథకాలు పాక్షికంగా అమలు చేశారు. పూర్తిస్థాయిలో అమలు చేస్తా మని ప్రకటిస్తున్న నాయకులు అసెంబ్లీ తర్వాత సంక్షేమ పథకాలు ప్రభుత్వం సైతం సానుకూలంగా ఉందనే ప్రచారం జరుగుతుంది.


సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలి

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలి. ముఖ్యంగా రైతు భరోసా రుణమాఫీ రేషన్ కార్డులతో పాటు పాక్షికంగా అమలు చేసిన పథకాలను సైతం పూర్తిస్థాయిలో అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. లేనిచో ప్రభుత్వం పై ప్రజలు తిరుగుబాటు చేయక తప్పదు.

వెంకటస్వామి ,గద్వాల, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి

ఉద్యాన పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహం


- జిల్లాలో క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం కింద మామిడి పంట ఎంపిక
- కలెక్టర్ విజయేందిర బోయి



నవతెలంగాణ- మహబూబ్‌నగర్

క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం కింద మామిడి పంట సాగు,సేంద్రీయ మార్కెటింగ్,ఎగుమతి అంశాలపై ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఆదర్శ రైతులకు నిర్వహిస్తున్న అవగాహన,ఇంటరాక్టివ్ సమావేశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.మంగళ వారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో మామిడి క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద మామిడి తోటల నమోదు, సేంద్రీయ ధృవీకరణ, ఎగుమతి దేశీయ మార్కెట్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఆదర్శ రైతులకు అవగాహన, ఇంటరాక్టివ్ సమావేశం ను ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశం ప్రపంచ మార్కెట్లో పోటీపడే విధంగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో, కేంద్ర ప్రభుత్వం హార్టికల్చర్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం అనే పథకాన్ని అమలు చేస్తోందని అన్నారు.ఈ పథకం కింద దేశంలో 11 రాష్ట్రాల్లో 12 క్లస్టర్లలో ప్రయో గాత్మకంగా అమలు చేయడం ప్రారంభిం చిందన్నారు.మన రాష్ట్రంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ను (ప్రస్తుత మహబూబ్ నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల్, నారా యణపేట) మామిడి పంటకు ఎంపిక చేసి, ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం ప్రారంభించిందని తెలిపారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో సుమారుగా 17,000 మందికి పైగా రైతులు, 52,912 ఎకరాలలో మామిడి పండ్ల సాగు చేస్తున్నారని తెలిపారు. ఈ ప్రాజెక్టు సుమారుగా రూపాయలు 165 కోట్ల బడ్జెట్ తో ప్రసాద్ సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ ను అమలు ఏజె న్సీ గా జాతీయ ఉద్యాన బోర్డు ద్వారా ఎంపిక చేసినట్లు తెలిపారు . కేంద్ర వాణిజ్య ,పరిశ్రమల మంత్రిత్వ శాఖ ద్వారా ఏర్పాటైన అగ్రికల్చర్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్పోర్ట్ డెవలప్మెంట్ అథారిటీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అర్.పి.నాయుడు మాట్లాడుతూ పొలాల,తోటల రిజిస్ట్రేషన్, పోర్టల్ లో మామిడి ఎగు మతులకు ఉన్న అవకాశాలు గురించి వివరి ంచారు. ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,ఉద్యాన శాఖ సయుక్త సంచాలకులు వి . బాబు,జిల్లా ఉద్యాన శాఖ అధికారి కె .వేణు గోపాల్ లు పాల్గొన్నారు.

రైతాంగ పోరాట యోధుడు దర్యా నాయక్




నవ తెలంగాణ -మహబూబ్ నగర్

వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు, సీనియర్ దర్యా నాయక్ అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో దర్యా నాయక్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దర్యా నాయక్ వీర తెలంగాణ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించారనితెలిపారు. మహత్తరమైన పోరాటంలో మట్టి మనసులను ఏకం చేసి ఎర్రజెండా చేత పట్టించి పోరాటం చేశారన్నారు.విసునూరు దొరతో పాటు రజాకారులలో వెన్నులో వణుకు పుట్టించిన పోరాట యోధుడని, ఎర్రజెండా ముద్దుబిడ్డ జాటోత్ ఠాను నాయక్ తమ్ముడిగా సాయుధ పోరాటంలో అన్నకు చేదోడు, వాదోడుగా ఉంటూ వీరోచిత పోరాటాలు నిర్వహించా రన్నారు.అనంతరం సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ మాట్లాడుతూ 8 సంవత్సరాలు జైల్లో, మూడు దఫాలుగా సర్పంచ్‌గా కొనసాగారని తెలిపారు. దున్నే వాడికి భూమి కావాలని నైజాం రజాకారుల ఆగడాలను అరికట్టాలని, వారి దోపిడీ కి వ్యతిరేకంగా బందూకు చేత పట్టిన వీరుడు దర్యా నాయక్ అని, కోనియాడారు. చివరి వరకు ప్రజల కోసం నిలిచినటువంటి నాయకులు దర్యా నాయక్ అని అన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కుర్మయ్య, జిల్లా నాయకులు కే ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ నాయకులు నందు, ప్రవీణ్, వంశీ, ఆంజనేయులు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయుల వేతనాలు చెల్లించాలి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



డీఎస్సీ 2024 నూతన ఉపాధ్యా యులు నియామకమై 2 నెలలు పూర్త యిన ఇంకా వేతనాలు చెల్లించాలని ఐక్య ఉపా ధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే రవికుమార్ ఎన్ వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళ వారం డీఈఓ ప్రవీణ్ కుమార్ ,జిల్లా ట్రెజరీ అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికలకు సంబం ధించిన సంపాదిత సెలవుల మంజూరు కు తగిన ఉత్తర్వులు ఇవ్వాలని, గత కొంత కాలంగా డిఈఓ కార్యాల యంలో పెండింగ్లో ఉన్న అన్ని రకాల సమ స్యలను పరిష్కరించాలని డిఈఓ ను కోరారు.డిఈవోని కలిసిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు పి ఉమాదేవి, జిల్లా కోశాధికారి వీ భాస్కర్, జిల్లా కార్యదర్శులు అజయ్, హేమంత్ కుమార్, మన్యం, కిష్ట్యా నాయక్, సుదర్శన్, ఖాదరయ్య, జయంతి, మహిళా సబ్ కమిటీ కో కన్వీనర్ కనకమ్మ పాల్గొన్నారు.

శ్యామల గళం సామాజిక చైతన్య పాటల తుఫాను

మహబూబ్ నగర్ : సామాజిక చైతన్య పాటల తుఫాను గాయని శ్యామల గళం కలానివని తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ డాక్టర్ గుమ్మడి వెన్నెల గద్దర్ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి చెందిన గాయని శ్యామల స్వీయ రచన, గానంతో రూపొందించిన వీరుల త్యాగానివో... అమరులరాగానివో ఓ పాటమ్మ అనే ప్రత్యేక పాట వీడియోను మంగళవారం హైదరాబాద్ లోని తెలంగాణ సాంస్కృతిక సారధి కార్యాలయంలో ప్రజా యుద్ధనౌక కుమార్తె,సాంస్కృతిక సారథి చైర్ పర్సన్స్ డాక్టర్ జి.వి. వెన్నెల గద్దర్ ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో అక్షయ్ రికార్డింగ్ స్టూడియో అధినేత మీసాల రామన్న, గాయని రేలా రేలా గంగా,జానపదా గాయకుడు డాక్టర్ లింగం శ్రీనివాస్, సిపిఐ వనపర్తి జిల్లా కార్యదర్శి కే.విజయ రాములు, గాయని శ్యామల, మహబూబ్ నగర్ జిల్లా ఏఐటీయూసీ నేత పి.సురేష్,నాగేశ్వరి, రేణుక, చెన్నమ్మ రామచందర్ మల్లేష్ యాదవ్,మీసాల ఎల్లెష్,బాలయ్య, నవదీప్ పాల్గొన్నారు.

19న చలో హైదరాబాద్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

గొర్రెల పెంపకందారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని 19 మధ్యలో హైదరాబాద్ చేపట్టినట్లు గొర్రెల మేకల పెంపకాదారుల సంఘం జిల్లా కన్వీనర్ శంకర్, శ్రీశైలం యాదవ్ , రాముల యాదవ్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిపోతున్న రెండో విడత గొర్రెల పంపిణీ నేటికి చేయలేదని, దళారుల ప్రమేయం లేకుండా గొల్ల కురుమల అందరికీ రెండు లక్షలతో నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 19 గురువారం జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమానికి జిల్లాలోని కాపర్లందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులకు బూట్లు పంపిణీ

నవాబ్ పేట : మండలంలో వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి స్వంత నిధులతో షఉస్ పంపిణీ చేయాలని సదుద్దేశ్యంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా మంగళ వారం మాజీ డీసీసీ అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి అధ్వ ర్యంలో మండల పరిధిలోని వీరిశెట్టిపల్లి వీరిశెట్టిపల్లి తండా కుమ్మరి గడ్డ తండా పోనియా నాయక్ తండా హజిలాపూర్ దయపంతులపల్లి నవాబుపేట కామారం పుటోని పల్లి తండా తిమ్మయ్యపల్లి పోమాల కొత్త కుంట తండా విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయ బృందం మార్కెట్ యార్డు చైర్మన్ హరలింగం వెంకటేష్ గౌడ్ నవాజ్ రెడ్డి నీల్య నాయక్ కోట్ల రాజేష్ శ్రీహరి శంకర్ నాయక్ గోపాల్ యాదవ్, రవిందర్ రెడ్డి పాల్గొన్నారు.

లగచర్ల రైతులపై అక్రమ కేసు ఎత్తి వేయాలి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్


కొడంగల్ నియోజకవర్గం ముఖ్యమంత్రి సొంత ప్రాంతమైన లగచర్ల లో రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని విడుదల చేయాలని నిరసన వ్యక్తం చేస్తూ డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, మాజీ ముడా చైర్మన్ గంజి వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజు, హన్వాడ మండలం అధ్యక్షులు కరుణాకర్ గౌడ్, మహబూబ్ నగర్ మండలం అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జంబులయ్య మూస నరేందర్, అన్వర్, కాడెం ఆంజనేయులు, పల్లి రవి, సుధాకర్, పాల సత్తి, రమేష్ నాయక్, కిషన్ పవార్, వర్ధ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల :లగచర్ల రైతుల ఘటనకు ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటీ ఆర్ గారి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు డా.లక్ష్మారెడ్డి పిలుపు మేరకు అంబేద్కర్ విగ్రహా నికి వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, వైస్ చైర్మన్ సారిక, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్ రెడ్డి, బుక్క మహేష్, దేశవాళి సతీష్ కుమార్, జ్యోతి, నాయకులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ : ఉమ్మడి గండీడ్ మండల మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,మహమ్మదాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బిక్షపతి,గండీడ్ మండల పార్టీ అధ్యక్షుడు పెంట్యానాయక్,గాదిర్యాల్ మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డిలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నంచర్ల గ్రామం లో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమ ర్పించారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు రఘు యాదవ్,రవి నాయక్,బాలాజీ, నాయకులు కిష్టయ్య,చిన్న హన్మయ్య, తిరుమల్ రెడ్డి,సాబేర్, శంకరయ్య,వెంకట్ రాములు,కోట్ల రాములు, బి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు సిబ్బందికి ఉచిత ఆరోగ్య శిబిరం

నవతెలంగాణ- మహబూబ్‌నగర్



జిల్లాలోని పోలీస్ సిబ్బందికి ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని మంగళవారం జోన్-7 జోగులాంబ జోన్ డిఐజి ,ఎల్.ఎస్.చౌహన్ ప్రారంభించారు. పోలీసు కవాతు మైదానంలో జిల్లా పోలీ సు సిబ్బందికి, కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య పోలీస్ సిబ్బందికి ఉపయోగపడాలని తెలిపారు.ఈ శిబిరంలో హాస్పిటల్ వైద్యులు,ఆరోగ్య నిపుణులు పాల్గొని, పోలీసు సిబ్బందికి వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా, రక్తపోటు, షుగర్, హృదయ సంబంధిత పరీక్షలు, అలాగే ఇసిజి, వంటి పరీక్షలను కూడా ఉచితంగా అందించారు. ఆరోగ్య సమస్యలపై పరి ష్కార మార్గాలను చర్చించడంతో పాటు అవసరమైన వైద్య సలహా లిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్, అదనపు ఎస్పీ రాములు, అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ రమణారెడ్డి, కేర్ హాస్పిటల్ డాక్టర్లు ప్రణీత్, కార్డియాలజిస్ట్, విశ్వనాథ్, ఆర్థోసర్జన్, జ్యోతి,ఆంకాలజీ, సందేశ్, న్యూరో ఫిజిసియన్,పోలీసు సిబ్బంది,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతం

- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, తెలంగాణ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి దంపతులు






నవతెలంగాణ- మహమ్మదాబాద్

మండలంలోని చౌదర్పల్లి గ్రామంలో వెలిసిన పురాతనమైన ప్రఖ్యాతిగాంచిన....బల భీమాంజ నేయ స్వామి దేవాలయంలో గత 3 రోజులనుండి స్వామివారి బ్ర హ్మోత్స వాలు అంగరంగ వైభవంగా కొనసాగు తున్నాయి. బల భీమాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళ వారం స్వామివారికి అభిషేకం, మంగళహారతి, సత్య నారాయణ స్వామి వ్రతంలో, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దంపతులు,కుటుంబ సభ్యుల మధ్య భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సుంకిరెడ్డి కృష్ణారెడ్డి,సుంకిరెడ్డి రాజేందర్ రెడ్డి,సుంకిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, కమతం ప్రదీప్ రెడ్డి,సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి,సుంకి రెడ్డి సతీష్ రెడ్డి, బాలముకుందం, చెన్నయ్య,యాదయ్య,ఆనంద్ గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేపట్టాలి

- బీసీ జాగృతి సేన మండల ప్రధాన కార్యదర్శి గొడుగు నరసింహులు



నవతెలంగాణ -జడ్చర్ల

రాష్ట్ర ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేపట్టాలి జడ్చర్ల పట్టణంలోని మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో బీసీ జాగృతి సేన మండల నాయకుల సమావేశంలో బీసీ జాగృతి సేన మండల ప్రధాన కార్యదర్శి గొడుగు నరసింహులు మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గ కేంద్రానికి 3000 ఇందిరమ్మ ఇళ్ల, పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని రాజకీయాకులకు తావు లేకుండా అర్హులైన లబ్ధిదారులకు వర్తింపజేయాలని కోరారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాలలో అసంపూర్ణంగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇల్ల నిర్మాణాన్ని పూర్తి చేసి ఇంటిస్థలంలేని నిరుపేదలకుల అందివ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో, పట్టణ అధ్యక్షులు శివరాములు, మండల నాయకులు కట్ట మురళి, పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు భీమ్ రాజ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్, ధర్మసమాజ్ పార్టీ నాయకులు రంగయ్య,గొల్లపల్లి యాదయ్య, నాగేష్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE XXVII ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: SECUNDERABAD
O.P.No. 175 OF 2024
Between:
L. Bhagavantha Rao and others ...Petitioners
AND
A. Mallesh & another ...Respondents
To,
R-1: A. Mallesh, S/o. A. Bachana, Aged: 39 years, Occ: Driver, R/o. Wanaparthy Mandal, Mahabubnagar District, Telangana State.
NOTICE
Please take notice that the above Petitioners have filed the above O.P. for compensation against Respondent No. 2 & 3. Several times notices was issued to you through court and R.P. but you have failed to receive the same. The case is posted on the day of **09-01-2025** for your appearance, on that day you have to appear either personally or through your counsel at 10.30 a.m. otherwise the matter will be decided in your absence.
(BY THE ORDER OF THE COURT)
Sd/- **L.R.PRAKASH, C.D.ARUNA, H. SHARON,** Advocates, H.No. 10-308/A/2, Vasanthapuri Colony, Malkajgiri, Hyderabad. Cell: 9866611022

ఇందిరమ్మ ఇళ్ల సర్వే త్వరగా పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

నవతెలంగాణ- వనపర్తి రూరల్

ఇందిరమ్మ ఇళ్ల సర్వే త్వరగా పూర్తి చేయాలని, తప్పులు లేకుండా చూసుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్ అన్నారు. మంగళవారం పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. రోజుకు కనీసం 25 ఇల్లు పూర్తి చేయాలని ఆన్లైన్ డేటా నమోదులో తప్పులు ఉండొద్దని సిబ్బందికి సూచించారు. అనంతరం ఆయన వెల్టూరు అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి పిల్లల సంఖ్య, స్టాక్ రిజిస్టర్‌ను అయన తనిఖీ చేశారు. అనంతరం మహాత్మ జ్యోతిబాపూలే, బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించారు. మెస్ కమిటీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆహార పదార్థాల స్టాక్‌ను పరిశీలించి విద్యార్థులతో కలిసి ఆయన సహపంక్తి భోజనం చేశారు. భోజనం నాణ్యతతో పాటు మెనూ ప్రకారం విద్యార్థులకు వడ్డించాలని, పారిశుధ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట పెద్దమందడి తహసీల్దార్ సరస్వతి, ఇన్చార్జి ఎంపీడీవో పుష్ప, ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రటరీ తదితరులు ఉన్నారు.

చోరీ కేసులో నింధితుల అరెస్టు

నవతెలంగాణ- పెబ్బేర్



గత నెలలో జరిగిన దొంగతనం కేసులో ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. పాన్‌గల్ మండలం దవాసి పల్లె గ్రామానికి చెందిన నందమ్మకు నాగందొడ్డి, జమ్మిచేడు గ్రామానికి చెందిన శివ, బోయ జమ్మన్న ఫోన్లో పరిచయమ య్యారు. నవంబర్ 11న ఆమెను పథకం ప్రకారం బ్రిడ్జి రంగాపూర్ దగ్గరికి రమ్మని అక్కడి నుంచి బీచుపల్లి కి వెళ్దామని తీసుకెళ్లారు. మహిళ దగ్గర ఉన్న 40 తులాల వెండి కడియాలు, రెండు గ్రాముల బంగారు కమ్మలు, ఒక గ్రాము మాట్నీలు, ఒక గ్రాం సైడ్ రింగులు తీసుకొని వాట్సాప్‌లో వాళ్ల అమ్మకు పంపాలని తీసుకొని పరారయ్యారు. నందమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఇద్దరు నిందితులను మంగళవారం అరెస్టు చేసి వారి నుంచి చోరీ చేసిన వెండి, బంగారు వస్తువులు స్వాధీనం చేసుకుని రిమాండ్ తరలించినట్లు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

నైపుణ్యం వెలికితీయడమే లక్ష్యం

- రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి
- రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటాలి
: అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

నవతెలంగాణ-వనపర్తి రూరల్

గ్రామీణ ప్రాంతంలో ఉండే నైపుణ్యవంతులైన క్రీడాకారులను వెలికితీసి అంతర్జాతీయ స్థాయికి పంపించడమే ముఖ్యమంత్రి కప్ లక్ష్యమని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు మంగళవారం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలను ఆయన అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 21 వరకు జరుగుతున్న సీఎం కప్ పోటీల్లో మంచి ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై అక్కడా అత్యుత్తమ ప్రతిభ కనబరచాలన్నారు. ఈ పోటీల్లో ప్రశంసా పత్రం పొందిన వారికి ఉద్యోగ నియామకాల్లో గ్రేస్ మార్కులు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను సీఎం కప్ క్రీడల ద్వారా గుర్తించి అకాడమీలో అత్యుత్తమ శిక్షణ ఇచ్చి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అందుకే ప్రతి క్రీడాకారుడు అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని, ఓటమి చెందితే అక్కడే ఆగిపోకుండా మరింత పట్టుదలతో పోటీల్లో పాల్గొనాలని చెప్పారు. అలాంటి క్రీడాకారులకు విజయం తప్పకుండా వరిస్తుందని ఉద్భోధించారు. రాబోయే రోజుల్లో దేశానికి అత్యధికంగా అంతర్జాతీయ క్రీడాకారులు, కోచ్‌లు తెలంగాణ నుండే వచ్చే విధంగా రాష్ట్రంలో క్రీడలకు ప్రోత్సహిస్తామని ఆయన తెలియజేశారు. చదువును ఏవిధంగా శ్రద్ధగా చదువుతారో అదే శ్రద్ధతో క్రీడలలో పాల్గొనాలని ఆయన సూచించారు. వనపర్తి జిల్లాకు స్పోర్ట్స్ స్కూల్ మంజూరు అయ్యిందని, అదేవిధంగా రూ.3.5 కోట్ల వ్యయంతో ఒక స్విమ్మింగ్ పూల్, అంతర్జాతీయ ప్రమాణాలతో హాకీ మైదానం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని ప్రతి ఒక్కరూ క్రీడలలో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి మన రాష్ట్రానికి పేరు తీసుకురావాలని సూచించారు.



మాట్లాడుతున్న స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న శివసేన రెడ్డి

అదనపు కలక్టర్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ ఈ నెల 7 నుండి 11 వరకు గ్రామ, మండలస్థాయిలో నిర్వహించిన సీఎం కప్ పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తి తో జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్రస్థాయిలో సైతం గెలుపొంది వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు ప్రభుత్వం అనేక మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని, ఇటీవల మెస్ చార్జీలు సైతం పెంచడం జరిగిందన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదువుకోవడంతో పాటు ఆటలపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ఆంతకు ముందు స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, అదనపు కలెక్టర్ సీఎంకప్ పతాకాన్ని ఆవిష్కరించి క్రీడా కారులతో క్రీడా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కబడ్డీ, ఖోఖో, తైక్వాండో క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్‌రెడ్డి, వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ బి.శ్రీనివాస్‌గౌడ్, ఎస్‌జిఎఫ్ సెక్రటరీ సురేందర్ రెడ్డి, కౌన్సిలర్ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

కేరళ ప్రజల హక్కులను కాపాడుదాం

- రౌండ్‌టేబుల్ సమావేశంలో సీఐటీయూ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు

నవతెలంగాణ-వనపర్తి రూరల్

కేరళ ప్రజల హక్కులను కాపాడుదాం, వారికి అండగా నిలబడదామని సీఐటీయూ నాయకులు అన్నారు. మంగళవారం సీఐటీయూ కార్యాలయంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్ అధ్యక్షతన కేరళ సంఘీభావ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.పరమేశ్వరచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఐటీయూ, ఏఐకేఎస్, తెలంగాణ రైతు సంఘం, ఏఐఏ డబ్ల్యూ యు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఐక్యంగా దేశవ్యాప్తంగా డిసెంబర్ 11 నుండి 22 వరకు దేశ వ్యాప్తంగా కేరళ సంఘీభావ దినం పాటించాలని అఖిల భారత కమిటీలు పిలుపునిచ్చాయని అందులో భాగంగానే వనపర్తిలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. అనేక రంగాల్లో దేశంలోని అన్ని రాష్ట్రాల కన్నా కేరళ ముందున్నదని, నూటికి నూరు శతం అక్షరాస్యత కలిగిన రాష్ట్రం దేశంలోనే కేరళని వారన్నారు. అక్కడి ప్రభుత్వం ఉన్న పరిమితులు తక్కువ బడ్జెట్ తో రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తుందని వారన్నారు. బీజేపీ ప్రభుత్వం కేరళకు సహకరించకుండా వారి హక్కులను కాలరాస్తూ ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పెడుతుందన్నారు. కేరళకు న్యాయబద్ధంగా రావలసిన వాటాల ప్రకారం నిధులు కేటాయించకుండా ఆర్థిక ఇబ్బందులను సృష్టిస్తుందని ,ప్రకృతి విపత్తులు వరదలు వచ్చిన ఆదుకోవడం లేదన్నారు. 15 ఫైనాన్స్ కమిషన్ కేటాయించిన డబ్బులు కూడా ఇవ్వడం లేదన్నారు. ఇటువంటి పరిస్థితులలో కేరళ ప్రజల హక్కులను కాపాడుదామని వారికి అండగా నిలబడదామని వామపక్ష ప్రత్యామ్నాయ విధానాలను బలపరుద్దామని వారు పిలుపునిచ్చారు. పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ తమిళనాడుకు మాత్రం పెద్ద ఎత్తున సహాయం చేసిందని వారన్నారు, ప్రధానమంత్రి పర్యటించిన ఖర్చులు రూ.45 లక్షలు రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం బిల్లు పంపిందని ఇదెక్కడి న్యాయమని వారు విమర్శించారు. గవర్నర్ అసెంబ్లీ ఆమోదించిన అనేక బిల్లులను ఆమోదించకుండా పాలనను ఇబ్బంది పెడుతున్నారని వారు విమర్శించారు. వామపక్ష ప్రభుత్వాన్ని అస్థిరాపరచడం కోసం మతాల మధ్య ఘర్షణలు పెడుతుందని వారన్నారు. కావున కేరళ ప్రజల హక్కులకు అండగా నిలబడదాం వామపక్ష ప్రత్యామ్నాయ విధానాలను బలపరుద్దామని వారు పిలుపునిచ్చారు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గంధం మదన్, జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, వనపర్తి పట్టణ నాయకులు ఎం.మన్యం, ఎల్లయ్య , బాలపీరు, గంధం రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

రెండవ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు



రిలే నిరాహారదీక్షలో కూర్చున్న సీపీఎం, మహిళా సంఘం నాయకులు

నవతెలంగాణ-వీపనగండ్ల

అర్హులైన వారికే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలంటూ మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో సీపీఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహారదీక్షలు మంగళవారం రెండో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ కాంతమ్మ, సీపీఎం గ్రామ కార్యదర్శి రవి ప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మిస్తామని చెప్పి ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిందని, ఏడాది పూర్తయినా ఇంకా మంజూరు చేయడం లేదన్నారు. గ్రామాల్లో అధికారులు సర్వేలు చేస్తున్నారని అర్హులైన వారిని గుర్తించి ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు ఇండ్లు మంజూరు చేయకుంటే పేదలను సమీకరించి ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ద ఖాజా, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు మహబుసాని, సిపిఎం గ్రామ నాయకులు ఖాజా హుస్సేన్, బిచ్చన్న అహ్మద్, రేవతమ్మ, సరోజ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌ను వెంటనే ప్రారంభించాలి

- సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా



ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

నవతెలంగాణ-వీపనగండ్ల

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి మంజూరైన అంబులెన్స్‌ను వెంటనే ప్రారంభించాలని సీపీఎం గ్రామ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం వీపనగండ్ల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బాల్రెడ్డి మాట్లాడుతూ 30 పడకల ఆసుపత్రికి, అంబులెన్స్ సౌకర్యం, సిబ్బంది, స్కానింగ్, ఎక్స్రే లేకపోవడంతో రోగులు ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారం రోజుల క్రిందట వనపర్తికి జిల్లాకు ఐదు అంబులెన్సులను కేటాయించిందని దాంట్లో వీపనగండ్లకు కేటాయించిన అంబులెన్స్‌ను వీపనగండ్లకు రాకుండా సంగారెడ్డి జిల్లాకు తీసుకువెళ్లారన్నారు. ఈ ప్రాంతంలో పాము కాటుకు, గుండెపోటుతో, గర్భిణులకు అత్యవసర సమయంలో వైద్యం కోసం అంబులెన్స్ లేక పలువురు చనిపోవడం జరిగిందన్నారు. ప్రజలు అనేక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాల వల్ల ఆసుపత్రికి సుగుణ పౌల్ట్రీ యాజమాన్యం అంబులెన్స్ మంజూరు చేయడం జరిగిందన్నారు. అంబులెన్స్‌కు డీజిల్ కోసం రోగుల నుండి రూ.1500 వసూలు చేసేవారని అది కూడా ఇక్కడ లేకపోవడం, రోగులకు ఇబ్బందులు ఏర్పడుతుందన్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి జూపల్లి కృష్ణారావు వీపనగండ్లకు కేటాయించిన అంబులెన్స్ ను తక్షణమే ప్రారంభించాలని, ఆస్పత్రికి ఖాళీగా ఉన్న వైద్య సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన తీవ్రతం చేస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యుడు, గ్రామ మాజీ ఉప సర్పంచ్ సిహెచ్ వెంకటయ్య, ఆశన్న, నాయకులు వెంకటేశ్వర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీల్లో ఆస్తిపన్ను వసూళ్లు వేగవంతం చేయాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ-వనపర్తి రూరల్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో ప్రాపర్టీ టాక్స్ వసూలు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్నులు కట్టని వారికి పోస్టు ద్వారా మరియు బిల్ కలెక్టర్ ల ద్వారా నోటీసులు పంపాలని ఆయన ఆదేశించారు. వాటితో పాటు నీటి కులాయి పన్ను వసూలు కూడా వేగవంతం చేయాలని ఆయన అన్నారు. నోటీసులతోపాటు వాట్సాప్ ల ద్వారా మెసేజ్లు కూడా పంపించాలని, అందులో డిజిటల్ పేమెంట్స్ చేయడానికి లింకును కూడా అందుబాటులో ఉంచాలన్నారు. ప్రాపర్టీ టాక్స్, నీటి కులాయి టాక్స్ వసూలు గురించి మున్సిపాలిటీ వాహనాల ద్వారా మైక్‌లో అనౌన్స్మెంట్ కూడా చేయాలని, ఈ నెలాఖరులోపు అందరికీ నోటీసులు పంపడం పూర్తి చేయాలన్నారు. ఫిబ్రవరి ఒకటవ తేదీ నుంచి అన్ని మున్సిపాలిటీల్లో ప్రాపర్టీ టాక్స్ వసూళ్ల కోసం ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. అన్ని మున్సిపాలిటీలలో ప్రాపర్టీ టాక్స్ వసూళ్లకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు. మున్సిపాలిటీలలో ట్రేడ్ లైసెన్స్ కలెక్షన్స్ కూడా పెంచాలని ఆయన సూచించారు. ఈ విషయంలో సీరియస్‌గా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా బడ్జెట్ సమావేశాలకు సంబంధించి బడ్జెట్ కాపీలను డ్రాఫ్ట్ చేసి సమర్పించాలని ఆయన ఆదేశించారు. అన్ని మున్సిపాలిటీల పరిధిలో ప్రతి బుధవారం రివిజన్ మేళా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఈ రివిజన్ మేళా ద్వారా ప్రజలకు అనేక రకాల సేవలు అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. రివిజన్ మేళా ద్వారా ప్రజలు ఎవరైనా ప్రాపర్టీ పేరు మార్పు గాని, మ్యూటేషన్ సేవలు గాని, ఇంటి నంబర్ కేటాయింపు లేదా మార్పు వంటి మొదలైన సేవలు పొందవచ్చని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

క్షయ నిర్ధారణ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

క్షయ వ్యాధి నిర్ధారణకు జిల్లాలో నిర్వహిస్తున్న 100 రోజుల కార్యక్రమాన్ని ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లాను క్షయ వ్యాధి రహిత జిల్లాగా మార్చేందుకు నిర్వహిస్తున్న 100 రోజుల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్షయ వ్యాధి నిర్ధారణ కోసం రూ. 20 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన ఆధునిక మొబైల్ ఎక్స్‌రే యంత్రాన్ని మంగళవారం ఆయన తన చాంబర్‌లో ప్రారంభించారు. స్వయంగా తాను కూడా ఒక ఎక్స్ రెని తీయించుకున్నారు. మార్కెట్లో ఒక్కో ఎక్స్‌రే కొరకు రూ.500 పైన చార్జీలు వసూలు చేస్తుంటారని. 100 రోజుల్లో జిల్లాలోని దగ్గు జ్వరంతో బాధపడుతున్న వారందరిని క్షేత్రస్థాయిలోనే పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారించేందుకు మొబైల్ ఎక్స్రే యంత్రాంగం కొనుగోలు చేయడం జరిగిందని ఆయన అన్నారు. గ్రామాల్లో ప్రజలు భయపడకుండా ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డాక్టర్ పరిమళ ఉన్నారు.

యాసంగి సాగుపై రైతులకు అవగాహన



వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా అవగాన కల్పిస్తున్న అధికారులు

నవతెలంగాణ-వీపనగండ్ల

మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మంగళవారం రోజు రైతులకు యాసంగి సాగులో సాగు చేయాల్సిన పంటలు, సస్య రక్షణ చర్యలు, యాజమాన్య పద్ధతులు, అధిక దిగుబడులని విత్తనాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మొక్కజొన్నలో కాండం తొలిచిపురుగు, వేరుశనగలు కత్తెర పురుగులు ఆశిస్తే తీసుకోవాల్సిన యాజమాన్య పిచికారి మందులపై, కూరగాయల సాగుపై ఎన్ పి ఎస్ ఎస్ అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి డా కేశ్వర్ గౌడ్, ఏ ఈ ఓ లు రజిత, నరేష్ , జితేందర్, మోహన్ కుమార్, విజయ్ గౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే



నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు మండలంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ముమ్మరంగా కొనసాగుతున్నది. మంగళవారం మండలంలోని తోమాలపల్లిలో మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించారు. ప్రతి పేదవాడికి ఇండ్లు మంజూరు చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మెఘారెడ్డి ఆదేశా లతో నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే అధికారులతో కలిసి పకడ్బందిగా అర్హుల వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు.

లగచర్ల రైతులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

- బీఆర్ఎస్ నాయకుల నిరసన

నవతెలంగాణ -పెబ్బేరు

రాష్ట్ర ప్రభుత్వం లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయి డిమాండ్ చేశారు. మంగళవారం మాజీ మంత్రులు కేటీఆర్, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశానుసారం పెబ్బేరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు వనం రాములు, దిలీప్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన చేపట్టి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లగచర్ల రైతులను హింసించి అక్రమంగా అరెస్టు చేసి బేడీలు వేయడాన్ని తీవ్రంగా తప్పు పట్టారు. తక్షణమే ప్రభుత్వం వారిపై కేసులను ఎత్తివేయాలని లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రి స్వామి, కౌన్సిలర్లు ఎల్లారెడ్డి, రామకృష్ణ, గోపి బాబు, నాయకులు పెద్దింటి వెంకటేష్, విశ్వరూపం, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల మండలంలో..

వీపనగండ్ల: లగర్చర్లలో రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని బీఆర్ఎస్ మండల నాయకులు ఎండి సర్దార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. లగర్చర్లలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై అక్రమ కేసులు పెట్టి, రైతులకు బేడీలు వేసి జైల్లో వేసి థర్డ్ డిగ్రీ ప్రయోగించడం హేమమైన చర్య అని అన్నారు. రైతులపై పెట్టిన అక్రమ పై కేసులను ఎత్తివేసి వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

మదనాపురం మండలంలో...

మదనపురం: లగచర్ల రైతులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని మాజీ జెడ్పీటిసి కృష్ణయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మదనాపురం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బిట్లి యాదగిరి, పట్టణ అధ్యక్షుడు ఆవుల బాలకృష్ణ, సింగిల్ విండో వైస్ చైర్మన్ శ్రీనివాసులు, మాజీ సర్పంచులు వంగూరు విజయేందర్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి , కురుమూర్తి, కృష్ణ, శివ రాములు, చిన్న రాములు, శివశంకర్, రమేష్, డైరక్టర్ శ్రీనివాసులు, మాజీ డైరెక్టర్లు సత్యం యాదవ్, దేశి వెంకటేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మనోజ్ కుమార్, నాగరాజు, మీసాల రాములు వెంకటన్న కార్యకర్తలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



అత్మకూరులో వినతి పత్రం ఇస్తున్న నాయకులు

ఆత్మకూరు మండలంలో...

ఆత్మకూర్: త్మకూర్ అమరచింత మండల కేంద్రాల్లో బీఆర్ఎస్‌శ్రేణులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఆత్మకూర్ పట్టణంలో అంబేద్కర్ చౌక్ లో బీఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు జానకి రాములు, వీరేశలింగం, సోంబాబు, రామకృష్ణ, రియాజ్ అలీ, హసన్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అమర చింత పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర బీఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతులపై అమానుష దాడిని ఖండిస్తున్నామన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, బాలరాజు, కలం పాష, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పెబ్బేరులో బీఆర్ఎస్ నాయకుల నిరసన



మదనాపురంలో..

రాష్ట్రస్థాయిలో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-పెబ్బేరు

అండర్ 15 క్రికెట్ పోటీల్లో పెబ్బేర్ మోడల్ స్కూల్ టీం రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించిందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ టి.నరేష్ కుమార్ తెలిపారు. ఈనెల 15, 16 తేదీల్లో వరంగల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి టీ - 10 అండర్ 15 క్రికెట్ టోర్నమెంట్‌లో మోడల్ స్కూల్ విద్యార్థులు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జట్టు తరుపున రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో పాల్గొన్నారు. ప్రథమ స్థానం కోసం వరంగల్ జట్టుతో హోరాహోరిగా జరిగిన మ్యాచ్ లో పెబ్బేర్ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. జట్టు కెప్టెన్ చరణ్, జట్టు సభ్యులు సాత్విక్, మహేశ్, భీష్మంత్, చందు, పరుశురాముడు, అఫ్రోజ్, యోగేశ్వర్‌ఫర్హాన్ రేహాన్, గణేశ్ లను ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి.నరేశ్ కుమార్ అభినందిస్తూ భవిష్యత్తులో మరెన్నో విజయాలను సాధించాలని అకాంక్షించారు. ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ కమలాకర్, టీ సంభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చిన్న గోపాల్, చిన్నయ్య, విజయలక్ష్మి,బుచ్చయ్య, మోసిన్, మంగమ్మ, నాగరాజు, రమేశ్ .ఫకీరయ్య,గంగాధర్, రవి కుమార్, ఖదీర్, సుమిత్ర, హేమలత, హాఫీజ్, అంజనీదేవి, సాహిత్య తదితరులు పాల్గొన్నారు.



హమాలీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- ఆల్ హమాలీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి డీ.ఈశ్వర్

నవతెలంగాణ-కొల్లాపూర్

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని ఆల్ హమాలీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి డీ.ఈశ్వర్ డిమాండ్ చేశారు. మంగళవారం కొల్లాపూర్ పట్టణంలోని రాఘవేంద్ర రైస్‌మిల్ ఆవరణంలో హమాలీ కార్మికుల సమావేశం సంఘం సీఐటీయూ అధ్యక్షులు పి.వెంకటస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను మార్చి సంపన్న వర్గాలకు అనుకూలంగా నాలుగు కోడులుగా చేసి కార్మికుల శ్రమను దోచి కార్పొరేట్లకు కట్టబెట్టిందని దుయ్యబట్టారు. హమాలీలు రాష్ట్రంలో ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం రెన్యువల్స్ రూపంలో లక్షల రూపాయలు చెల్లిస్తున్న సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోవడం దుర్మార్గమన్నారు. హమాలీ కార్మికులు హమాలీ కార్మికులకు అడ్డాలు గాని, విశ్రాంతి భవనాలు లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం వారికి సంక్షేమ పథకాలలో భాగంగా ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. హమాలీలకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వీరి సమస్యలు పరిష్కారం చేయకుంటే హమాలీలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో హమాలి సంఘం కార్యదర్శి ఈదన్న, కోశాధికారి సత్యనారాయణ, హమాలీ సంఘం నాయకులు సంతోష్, మల్లేష్, ఖాదర్, కార్మికులు సంగేమ్, ఎల్లయ్య, పక్కీర, రాముడు, రామకృష్ణ, సహదేవ్, పి.రాముడు, రాజు తదితరులు పాల్గొన్నారు.

విశ్వశాంతి వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కేవీపీఎస్ నాగర్‌కర్నూల్ జిల్లా నాయకుడు సంజీవ్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం కొల్లాపూర్‌లోని విశ్వశాంతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పనులు పంపిణీ చేశారు. అనంతరం సంజీవ్ మాట్లాడుతూ యువత అనునిత్యం ఏదో ఒకసేవాలో ఉండాలని వృద్ధులతో ఆశీర్వాదం తీసుకున్నాడు. ఆశ్రమంలోని వృద్ధులు సంతోషంతో సంజీవ్‌ను ఆశీర్వదించారు. కార్యక్రమంలో పి.మురళి, కే.శివ, బి.మహేష్, ఏ.అశోక్, రాజు, కె.రాము, ఎస్.ప్రవన్ కుమార్, శివకృష్ణ, ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

గుడ్ల నర్వలో ఉప్పరికుంట గండి



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని గుడ్ల నర్వ గ్రామంలో ఉన్న ఉప్పరికుంట చెరువు దాదాపుగా నాలుగైదు రోజులు గడిచిన తర్వాత అక్కడ ఉన్నటువంటి మత్స్యకారులు గండిని గమనించి గ్రామస్తులకు తెలియజేయడంతో వారు వెంటనే స్పందించి స్పందించిన నాయకులు లేట్ల వెంకట్ పద్మ తిరుపతయ్య వెంటనే స్పందించి ఇక్కడ ఉన్నటువంటి హెచ్‌సి కంపెనీ జీఎం తెలియజేయడంతో వారు వెంటనే స్పందించి ఈ గండి పూడ్చే ఏర్పాట్ల చేశారు. దాదాపుగా దీని ఖర్చు రెండు లక్షల వ్యయంతో పూర్చారు. ఈ సందర్భంగా గుడ్ల నర్వ మత్స్య కార్మికులు అందరూ సహకారంతో గ్రామ ప్రజలు అందరి సహకారంతో ఈ పూడ్చే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గుడ్ల నర్వ నాయకులు కంపెనీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లేట్ల వెంకట్ పద్మ తిరుపతయ్య మాజీ సర్పంచ్, మహేష్, పద్మశివుడు, మత్స్య కార్మికుల సంఘం అధ్యక్షులు ముక్తాల జంగయ్య, కార్యదర్శి గొర్ల శ్రీనివాసులు, సుప్పరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.


ఇద్దరిపై కేసు నమోదు, రిమాండ్



నవతెలంగాణ - తెలకపల్లి

డ్యూటీలో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ విధులకు ఆటంకపరిచిన ఇద్దరిపై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై బి.నరేష్ అందించిన వివరాలు ప్రకారం ఈనెల 15న మధ్యాహ్నం మండల కేంద్రంలోని లింగాల రోడ్డులో ఉన్న భారత్ పెట్రోల్ బంక్ వద్ద గొడవ జరుగుతుందని సమాచారం రాగా డ్యూటీలో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ రేణయ్య అక్కడ చేరుకొని సర్ది చెప్పే ప్రయత్నం చేయుచుండగా తెలకపల్లి గ్రామానికి చెందిన రజనీకాంత్, కొంగరి జయప్రకాష్, ఇద్దరు కలిసి డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ రేణయ్యతో దురుసుగా ప్రవర్తించి విధులకు ఆటంక పరిచినందుకు కానిస్టేబుల్ యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి న్యాయమూర్తి ముందు హాజరు పరచగా వారి నిర్ణయం మేరకు ఈ కేసులో ఉన్న ఇద్దరు వ్యక్తులను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై బి.నరేష్ మంగళవారం తెలిపారు.

తల్లి, కూతురు అదృశ్యం కేసు నమోదు



నవతెలంగాణ - తెలకపల్లి

తల్లి, కూతురు అదృశ్యంపై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్సై బి.నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పెద్దూరు గ్రామానికి చెందిన జంగం శ్రీను అదే గ్రామానికి చెందిన జంగం మంజుల(23)తో 10 సంవత్సరాల క్రితం వివాహం కాగా వారికి 6 సంవత్సరాల బిందుశ్రీ, అనే కుమార్తె ఉందని ఇరువురు భార్యాభర్తలు సోమవారం కూలి పనికి పోయి తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చిన తర్వాత మంజుల ఎవరితోనో ఫోన్ మాట్లాడుతూ తన భర్తను చూసి ఫోన్ కట్ చేయగా ఆ విషయం భర్త శ్రీను అడగగా నీకెందుకని సమాధానం చెప్పినదని, ఆ తర్వాత రాత్రి యధావిధిగా భోజనం చేసి ఇరువురు ఇంట్లో నిద్రించగా మంగళవారం ఉదయం శ్రీను నిద్రలేచి చూసేసరికి తన భార్య మంజుల, కూతురు బిందుశ్రీ కనిపించలేదని ఎంత వెతికినా వారి ఆచూకీ దొరకకపోవడంతో మంజుల భర్త శ్రీను మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి.నరేష్ తెలిపారు.

ప్రజలు తపాలా కార్యాలయాలను వినియోగించుకోవాలి

- తపాలా డివిజన్ పర్యవేక్షకులు భూమన్న



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలాన్ని తపాలా కార్యాలయాల ద్వారా అమలు చేస్తున్నారని ప్రజలు తపాలా కార్యాలయాలను వినియోగించుకోవాలని వనపర్తి తపాలా డివిజన్ పర్యవేక్షకులు భూమన్న కోరారు. మంగళవారం జిల్లా తపాలా అధికారి సృజన్ నాయక్‌తో కలసి స్థానిక తపాలా కార్యాలయంలో గ్రామీణ తపాలా సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో తపాలా పొదుపు పథకాలపై సిబ్బంది ఇంటింటికి తిరిగి పొదుపు పథకాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రధాన మంత్రి కిసాన్ డబ్బులు, గ్యాస్ సబ్సిడీ డబ్బులు, ఇతర సంక్షేమ పథకం డబ్బులు తపాలా ఖాతాలలోనే జమ చేస్తున్నారన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఇంటికి వెళ్లి తెలియజేసి పొదుపు ఖాతా ఉండేలా చూడా లని ప్రతి ఒక్కరికి జీవిత భీమా, ప్రమాద భీమా కల్పించాలని తపాలా సిబ్బందికి సూచించారు. అనంతరం కార్యాలయంలో ఆవరణలో చెట్లు నాటారు. ప్రతిభ కనబరిచిన సిబ్బందిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో తపాలా బ్యాంకు మేనేజర్ ప్రసాద్, భవాని గౌడ్, సహాయకులు జగన్ గౌడ్, పోస్ట్ మాస్టర్ రవికుమార్, బీపీఎంలు కుర్మయ్య, గోపాల్ రావు, వనజ, సుభాషిణి, నిరంజన్, శశిధర్ పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పాదిల రామయ్య
- ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పాదీల రామయ్య ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,790 గ్రామపంచాయతీలో పనిచేస్తున్న 60వేల మంది గ్రామ పంచాయతీ కార్మికులు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని గ్రామపంచాయతీ కార్మికులను ఉద్యోగులుగా గుర్తించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు





చేయాలని ప్రధాన డిమాండ్లతో ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తే అర్ధరాత్రి పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఇప్పటికైనా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేసి కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో గ్రామపంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షులు రామకృష్ణ, అబ్దుల్లా, కురుమయ్య, మల్లేష్ తదితరులు అరెస్టు చేశారు.

కొల్లాపూర్ రూరల్ : అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని గ్రామ పంచాయతీ వర్కర్స్, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్ అన్నారు. మంగళవారం ఛలో హైదరాబాద్ కార్యక్రమం కోసం హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన నిరసనకు బయలుదేరుతున్న గ్రామపంచాయతీ కార్మికులను ముందస్తుగా కొల్లాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్, యూనియన్ కొల్లాపూర్ మండల అధ్యక్షులు బాలస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ జల్లాపురం బాలరాజు, ఉపాధ్యక్షుడు పరమేష్, సహాయ కార్యదర్శి రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : అక్రమ అరెస్టులతో భయపడితే భయపడేది లేదని మండల గ్రామపంచాయతీ యూనియన్ అధ్యక్షులు ఇంద్రకంటి బాలస్వామి అన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఛలో హైదరాబాద్ పిలుపుతో హైదరాబాదులోని ఇందిరాపార్క్‌లో జరిగే వెళుతున్న గ్రామపంచాయతీ కార్మికులను స్థానిక పోలీసులు అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని ఆయన ప్రభుత్వాన్ని ఘాటు ఘాటుగా విమర్శించారు. అరెస్ట్ అయిన వారిలో ఇంద్రకంటి బాలస్వామి, గ్రామ పంచాయతీ కార్మికులు ముదునూరు మద్దిలేటి, పల్లె మల్లయ్య, రాజేందర్, వెంకటయ్య, రాములు, ఎల్లమ్మ, గౌరమ్మ, బాలీశ్వరమ్మ మందుకుంట బాలమ్మ, చిన్న బాలమ్మ రవీందర్, భాస్కర్, జ్యోతి, చంద్రకళ, లక్ష్మి తదితరులు ఉన్నారు.



రైతులకు బేడీలేసిన దుర్మార్గమైన కాంగ్రెస్ ప్రభుత్వం

- మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్



నవతెలంగాణ-అచ్చంపేట

లగచర్ల రైతులకు క్రమంగా కేసులు పెట్టి బేడీలేసిన దుర్మార్గమైన ప్రభుత్వం కాంగ్రెస్ అని అచ్చంపేట మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించారని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సంవత్సరం వార్షికోత్సవం జరుపుకోవడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు మనోహర్ ప్రసాద్, రమేష్ రావు, పార్టీ నాయకులు అమీనోద్దీన్, బండపల్లి వెంకటయ్య, శంకర్ మాదిగ, మాధవాచారి, గాలిగూటి జగదీష్, అజ్జు, రవినాయక్, దేవా, రాజు పాల్గొన్నారు.

తెలకపల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీరుపై మంగళవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నాగర్‌కర్నూల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్



మాధవరం హనుమంతరావు మాట్లాడారు. రైతన్నలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ మాధవరం హనుమంత రావు, సుందర్ రెడ్డి, కే.లక్ష్మారెడ్డి, బి.రాములు, బి.నరసింహ, మాజీ ఎంపీటీసీ ఆర్.రమేష్, జి.మాధవరెడ్డి, సత్యం, విష్ణు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ, పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : కొల్లాపూర్ బీఆర్ఎస్ నాయకులు లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వెల్దండ : మండల కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పిలుపుమేరకు కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా మండల పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్టరామ్ రెడ్డి, మాజీ సర్పంచ్ శేఖర్, ఉప సర్పంచ్ నిరంజన్, మండల యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి, పోలే అశోక్, నిరంజన్, మధుసూదన్ రెడ్డి , హనుమంతు, లింగం, రాజు, కొండల్, శేఖర్, ప్రభాకర్, నాగయ్య, ఈదులపల్లి శ్రీను, సక్రు, రవికుమార్, చెన్నయ్య, జగన్, దశరథ్, వెంకటయ్య, సంజీవ, శ్రీను, మహేష్ పాల్గొన్నారు.





డీసీసీ బ్యాంక్ భవన నిర్మాణంకు స్థల పరిశీలన



నవతెలంగాణ-బిజినేపల్లి

మండల కేంద్రంలోని డీసీసీ బ్యాంక్ భవన నిర్మాణంకు స్థల పరిశీలన కోసం ఉపముఖ్య కార్యనిర్వాహణాధికారి జిల్లా ప్రజా పరిషత్ నాగర్‌కర్నూల్, గోపాల్ నాయక్ మంగళవారం మండల ప్రజా పరిషత్ పాత బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ వారి బ్రాంచ్ భవన నిర్మాణం కొరకు స్థల పరిశీలన చేశారు. వారి వెంట ఎంపీడీవో జి.కథలప్ప, ఎమ్మార్వో శ్రీరాములు, సంబంధిత బ్యాంకు మేనేజర్, ఎంపీఓ నరహులు, సర్వేయర్ ఉన్నారు.

కుక్కల దాడిలో 18 మేకలు మృతి

- రూ.లక్షా 50వేల ఆస్తి నష్టం



పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని దేవుని తిరుమలాపూర్ గ్రామంలో మంగళవారం అంకలి గిరిలో అంకల్లి పద్మకు చెందిన 18 మేకలు, మేక పిల్లలను ఇంటి దగ్గర ఎవరు లేని సమయంలో కుక్కలు 18 మేక పిల్లలను చంపి వేశాయని బాధితురాలు పద్మ తెలిపారు. వీటి విలువ రూ. 1,50,000 ఉంటుందని, తన భర్త చనిపోయాడని ప్రభుత్వపరంగా తమను ఆదుకోవాలని బాధితురాలు ప్రభు త్వాన్ని కోరారు. సంఘటన తెలిసిన స్థానిక సర్పంచ్ వి.సత్యం, మండల సీపీఐ కార్యదర్శి బాధితురాలు పద్మ ఇంటికి వెళ్లి పరామర్శించారు. బాధితురాలు పద్మకు ప్రభుత్వపరంగా డబ్బులు వచ్చే విధంగా చూస్తామని వారు హామి ఇచ్చారు.

నేటి నుంచి నూతన తహసీల్దార్ భవనంలో కార్యకలాపాలు : తహసీల్దార్

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలో అద్దె భవనంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం నుంచి నూతనంగా నిర్మించిన తహసీల్దార్ భవనంలోకి మార్చడం జరుగుతుందని తహసీల్దార్ జే.కే.మోహన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇక మీదట అన్ని కార్యక్రమాలు నూతన భవనంలోని కార్యాలయంలో జరపడం జరుగుతుందని, ఈ విషయాన్ని మండల ప్రజలు గుర్తించి సహకరించాలని ఆయన కోరారు.



మహారాజశ్రీ జిల్లా కోర్టు నాగర్‌కర్నూల్
ఎ.ఎస్: 4/22

బాలమ్మ ...అప్పిల్లెంట్
మరియు
జంగయ్య గౌడ్, ఇతరులు ...ప్రతివాదులు

To,
1. శ్రీమతి ముకురాల జంగమ్మ భర్త లేట్ జంగయ్య గౌడ్, 70 సంగలు ఆర్/ఓ. జూబిలినగర్, అచ్చంపేట టౌన్.
2. శ్రీమతి పద్మ భర్త రవీందర్ గౌడ్ (తండ్రి లేట్ జంగయ్య గౌడ్), 48 సంగలో ఆర్/ఓ. గుండూర్ గ్రాగ కల్వకుర్తి మంగ,
3. శ్రీమతి భార్గవి భర్త సురేందర్ గౌడ్ (తండ్రి లేట్ జంగయ్య గౌడ్) 42 సంగలు, ఆర్/ఓ. అన్నారం గ్రాగ వనపర్తి మంగ, గార్లకు

ఇందువెంట తెలుపడమేమనగా పై అప్పిల్లెంటు గారు మీపై వేసిన పై కేసు తేది 20-12-2024 నాడు సదరు కోర్టులో మీ హాజరు కోర్టులో మీ హాజరు నిమిత్తం కలదు కావున సదరు పై తేది నాడు ఉదయం 10.30 నిగకు మీరు స్వయముగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై మీ వాదనలు తెలుపుకోగలరు లేని యెడల మీ పరోక్షములో రికార్డు ప్రకారం కేసు తదుపరి నడుపబడును.

// కోర్టు ఉత్తర్వుల ప్రకారం //

ఇట్లు,
వి. రాధాకృష్ణ
అడ్వకేట్
Po & Dist: నాగర్ కర్నూలు-509209,
తెలంగాణ. సెల్: 9440454668

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇంటి సర్వే



నవతెలంగాణ-తాడూర్

ఇందిరమ్మ ఇంటి సర్వే మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇంటి సర్వే ముమ్మరంగా కొనసాగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇల్లు లేని వారికి ఇల్లు నిర్మించడం కోసం ఐదు లక్షల ఆర్థిక సహాయం ఎన్నికల ఇచ్చిన హామీల్లో భాగంగా ఇంటి సర్వే నిర్వహిస్తున్నారు. అధికారులే ఇంటింటికి వెళ్లి ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబంలోని కుటుంబ స్థితిగతులను ఇంటి నిర్మాణస్థితిని కుటుంబ సభ్యుల మొదలైన వివరాలను సేకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్, వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రజ పాలనలో ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మంత్రి జూపల్లి, మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, జడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య ఆదేశాల మేరకు గ్రామ మాజీ సర్పంచ్ రామ్‌లాల్ నాయక్, సెక్రెటరీ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే కోసం ఇందిరమ్మ ఇండ్ల కమిటీని వేశారు. ఇందిరమ్మ కమిటి సభ్యులు కెతావత్ జ్యోతి, పాత్లవత్ అలివేలు, జే.తారునాయక్, కే.శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ ముడావత్ రామ్‌లాల్ నాయక్ కలిసి ప్రతి గడప గడపకు తిరుగుతూ ఇండ్ల సర్వేను చేపట్టి యాప్‌లో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రవి, నరేష్, మోహన్, రాజు, గోపాల్ గ్రామ మహిళ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సాతాపూర్ గ్రామంలో..

ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వం చేపట్టిన సర్వే మంగళవారం మండల పరిధిలోని సాతాపూర్‌లో



కాంగ్రెస్ యువ నాయకులు శివరాజేశ్వరరావు,గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణ ఇందిరమ్మ కమిటీ సభ్యులు సర్వే నిర్వహించి ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో లబ్ధిదారులను పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కుందేళ్ళ పద్మ, పరశురాముడు, కోళ్ళ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు నారాయణరావు, వడ్డే వెంకటయ్య, పెద్దకొత్తపల్లి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాలరావు, యూత్ కాంగ్రెస్ జూపల్లి యువసేన నాయకులు అరిపల్లి అర్జున్ యాదవ్, కుందేళ్ళ నగేష్, బోయ కుర్మయ్య, సాయి గౌడ్, ఎస్.ఆంజనేయులు, వార్డ్ మెంబర్స్ శ్రీశైలం, శ్రీను, వెంకటయ్య పుట్టపాగ కురుమయ్య, బోయ రాజు, సౌట విష్ణు, గంగయ్య, బి.కృష్ణ, పి.శ్రీను, కొమ్ము ధనుష్, దవడ రాజు, సింగారం మల్లేష్, శ్రీను, ఇమ్రాన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

చేప మాంసం ఆరోగ్యదాయకం

- మత్స్య కార్మికులు సంక్షేమ పథకాలను ఉపయోగించుకోవాలి
- ఇక్కడ ఉత్పత్తి చేసిన 30 శాతం చేపలు ఇక్కడే వినియోగం
- ఈ ఏడాది 21 మందికి బీమా కల్పించాం
- రజిని, మత్స్యశాఖ ఏడీ, నాగర్‌కర్నూల్ జిల్లా



నవ : చేపల ఆహారం వాటి ఉత్పత్తి పట్ల మీ అభిప్రాయం ఏమిటి?

ఏడీ : చేపల మాంసం చాలా శ్రేష్టమైనదని డాక్టర్లు సైతం చెబుతున్నారు. కొవ్వు లేని ఇతర అన్ని ప్రొటీన్లు ఉన్న ఏకైక మాసం చేపల ద్వారా లభిస్తోంది. ప్రతిరోజు తిన్నా దీని వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్ ఉండదు. ఈ జిల్లాలో చేపలకు అధిక వనరులు ఉన్నాయి. పుష్కలంగా తక్కువ ధరకు లభించే మాంసం చేపల ద్వారా లభిస్తోంది.

నవ : మత్స్యకార్మికులు ఎంత మంది ఉన్నారు? మత్స్యసంపద ఎంత వస్తోంది?

రజిని : నాగర్‌కర్నూల్ జిల్లాలో మత్స్యకార్మిక సంఘాలు 235 ఉన్నాయి. 18వేల మంది కార్మికులు ఉన్నారు. ఈ జిల్లాలో మొత్తం రెండు వేలకు పైగానే చెరువులు ఉన్నాయి. ఇప్పటి వరకు 82.5లక్షల చేప పిల్లలను వదిలినాం.వీటిలో చేపల వృద్ధి అధికంగా ఉంటుంది. ప్రయివేటు చెరువులు ఈ జిల్లాలో రెండు ఉన్నాయి. ఒక్కో యూనిట్ విలువ రూ.7 లక్షలు ఉంటుంది. ఒక హెక్టారు భూమిలో ఈ చెరువులను తవ్వాల్సి ఉంది. ప్రతి ఏటా ఈ జిల్లాలో 19వేల టన్నుల మత్స్యసంపద వస్తోంది. ఇక్కడ ఉత్పత్తి తయారయ్యే చేపల్లో 30శాతం ఇక్కడే తింటారు. మిగితా 70శాతం ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తారు.

నవ : ఎక్కడికి ఎగుమతి చేస్తారు?

రజిని : జిల్లా నుంచి ఇతర రాష్ట్రాలకు మత్స్యసంపద ఎగుమతి అవుతోంది. ముఖ్యంగా హైదరాబాద్, కలకత్తా, కర్నాటక, తమిళనాడు వంటి ప్రాంతాలకు అధికంగా ఎగుమతి చేస్తారు. ఇతర ప్రాంతాల వారు వచ్చి ఇక్కడికి చేపల వేట చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇతర ప్రాంతాల వారు ఇక్కడికి అక్రమంగా చొర బడకుండా ఒక విధానం తీసుకరావాలి.

నవ : తెలంగాణ ప్రభుత్వం ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది?

రజిని : ఏ కారణం చేతనైనా ప్రమాదానికి గురై చనిపోతే.. రూ.5 లక్షలు బీమా ఇస్తారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 21 కేసులకు పరిహారం ఇచ్చాం. ఈ ఏడాది 22 కొత్త సొసైటీలు ఏర్పడ్డాయి. 10మంది కార్మికులకు చేపల ఆహార తయారిలో శిక్షణ ఇప్పించాం.

నవ : అలవి వలలతో చేపల వేట చేస్తున్నట్లు సమాచారం? దీనిపై మీ సమాధానం?

రజిని : అలవి వలలు ఉపయోగించి చేపల వృత్తి చేస్తే. చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఇప్పటి వరకు అలవి వలలతో వేట చేయడం మా దృష్టికి రాలేదు. వస్తే కఠినమైన చర్యలు తీసుకుంటాం.

నవ : మత్స్య కార్మికులకు మీరు ఇచ్చే సలహాలు సూచనలు ఏమిటి?

రజిని : జిల్లాలోని మత్స్యకార్మికులు చేపల వేట ద్వారా ఆదాయాన్ని పెంచుకోవాలి. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలను ప్రతిఒకరు ఉపయోగించుకోవాలి. ప్రభుత్వం మీకు అన్ని రకాల అండదండలు ఇస్తోంది. వేట సమయంలో తగిన జాగ్రతలు తీసుకోవాలని కోరుతున్నాం.

మాంసాహారంలో చేపలకు మించిన ఆరోగ్యదాయకమైన ఆహారం మరొటి లేదు. కొవ్వులేని, ఇతర వ్యాధులు రాని ఏకైక మాంసం చేపల ద్వారా మనకు లభిస్తోంది. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను మత్స్యకార్మికులు ఉపయోగించుకోవాలి. ఈ జిల్లాలో ఉత్పత్తి అయ్యే చేపల్లో 30 శాతం ఇక్కడే వినియోగం అవుతోంది. మిగితా సంపద ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయబడుతోంది. ఈ ఏడాది 21మందికి బీమా సౌకర్యం కల్పించాం. అత్యధిక నీటి వనరులు ఉన్న నాగర్‌కర్నూల్ జిల్లాలో మత్స్యకార్మికులు వృత్తి నైపుణ్యం ద్వారా ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా జాగ్రతగా నీటిలో వేట కొనసాగించాలని మత్స్యశాఖ నాగర్‌కర్నూల్ ఏడీ రజినీ అన్నారు. ఆమె ఏడాది పూర్తవుతున్న సందర్భంగా నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
బుధవారం | డిసెంబర్ 18, 2024 | www.navatelangana.com

ఆశావర్కర్లకు ఫిక్స్డ్ వేతనం చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా అధ్య క్షులు జీ. వెంకట్రామరెడ్డి



నవ తెలంగాణ - ఊట్కూర్

ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18,000 ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ. వెంకట్రామరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఆశా వర్కర్ల బస్సు జాతాకు సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 22న నారాయణపేటలో ఉదయం 9 గంటలకు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగే బస్సు యాత్ర కార్యక్రమాన్ని ఆశావర్కర్లు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆశా వర్కర్లకు పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు . పారితోషకం లేని పనులు ఆశావర్కర్ల శ్రమను ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు. గత పది సంవత్సరాలుగా ఆశావర్కర్లను బీఆర్ఎస్ మోసం చేసిందని ఆరోపించారు. ఆశా వర్కర్ల హక్కులను బీజేపీ కాలరాస్తుందని ఆరోపించారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18,600 సాధించుకోవాలంటే పోరాటమే మార్గమని అన్నారు . ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి వినతి



నవ తెలంగాణ - ఊట్కూర్

లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి,రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలోని నిరసన వ్యక్తం చేసి అంబేద్కర్ విగ్రహాన్ని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మక్తల్ నియోజవర్గ తొలి శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు..ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్ , లక్ష్మారెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ ఎల్లా గౌడ్ , ఊట్కూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ హిబాద్‌తుల్ రహిమాన్, తరుణ్ రెడ్డి , గంగాధర్ చారి (గంగు) , మైనార్టీ నాయకులు ఆసిఫ్ , హోటల్ ఖలీక్ తో పాటు నాయకులు, కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ విశ్రాంతి ఉద్యోగుల దినం



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలకేంద్రంలో జాతీయ విశ్రాంతి ఉద్యోగుల దినాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక ఆర్య సమాజ్ మందిరంలో విశ్రాంతి ఉద్యోగులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగులు చందులాల్ , కనకప్ప, ఎల్కోటి జనార్దన్ రెడ్డి , ఇస్మాయిల్ , టీచర్ (పార్ల) గోవిందప్ప, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి , మోహన్ రెడ్డి , విశ్రాంతి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

- ట్రాఫిక్ పోలీసులు

నవతెలంగాణ - నారాయణపేట



రోడ్డు నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాల్ రాజు సూచించారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. మంగళవారం ట్రాఫిక్ పోలీసులు జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తా, యాద్గిరి ప్రధాన రహదారిపై ప్రజలు, వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమ త్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని, సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని , మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురై అవకాశం ఉంటుందని సూచించారు. జాగ్రత్తగా వచ్చే వారి వాహనాలకు కూడా రోడ్డు ప్రమాదాలు జరిగా అవకాశం ఉంటుందని అన్నారు. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానాతో పాటు జైలుకు పంపించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

మెనూ ప్రకారం ..
మధ్యాహ్న భోజనం అందించాలి

- సీఈవో భాగ్యలక్ష్మి

నవ తెలంగాణ - నారాయణపేట

మధ్యాహ్నం భోజనంలో మెనూ పాటించాలని సీఈఓ భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం కస్తూర్బా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని జిల్లాకు పేరు తేవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు వడ్డించే భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీసీఈఓ జ్యోతి,హాస్టల్ ప్రత్యేక అధికారి పాల్గొన్నారు.



ఆర్పీల అక్రమ అరెస్టులను ఖండించండి : సీఐటీయూ

నవ తెలంగాణ - నారాయణపేట



నారాయణపేట మున్సిపల్ మెప్మా పరిధిలో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్స్ (ఆర్పీ) లను పోలీసులు మంగళవారం తెల్లవారుజామున అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించడం అన్యాయమని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ.వెంకట్రామరెడ్డి, జిల్లా కార్యదర్శి బాల్‌రామ్, ఆర్పీల యూనియన్ జిల్లా అధ్యక్షులు వడ్ల సౌభాగ్య అన్నారు. అరెస్ట్ అయిన వారిని పోలీస్ స్టేషన్లో సీఐటీయూ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు పరామర్శించారు. ఆర్పీలకు సంబంధించి ఎలాంటి ధర్నాలు, సభలు లేకున్నా పోలీసులు అరెస్టులకు పాల్పడడం దారుణమని అన్నారు. అర్థం లేని అరెస్టులతో ఆర్పీలను ఇబ్బంది పెట్టొద్దని హితవు పలికారు. ఆర్పీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, హెల్త్ కార్డు ఇన్సూరెన్స్ 10 లక్షలు, జాబ్ చార్ట్, ఉద్యోగ భద్రత కల్పించాలని చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని పోరాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమాలకు సంబంధం లేని కార్మికులను అరెస్ట్ చేయడం తగదని అన్నారు. యూనియన్ నాయకులు పి.లింగమ్మ గొడుగు సుజత, గడ్డం లక్ష్మి, నాగేంద్రమ్మ గౌసియా బేగం తదితరులు ఉన్నారు.

నెలనెల అందని ..
మధ్యాహ్న భోజనం బిల్లులు



- ఇబ్బందుల్లో మధ్యాహ్న భోజన కార్మికులు
- పెండింగ్‌లో కోడిగుడ్ల బిల్లులు
- అప్పులు చేసి మధ్యాహ్నం భోజనం అందిస్తున్న వైనం
- నెలనెల బిల్లులు చెల్లించాలని

మధ్యాహ్న భోజన కార్మికుల వేడుకోలు

నవ తెలంగాణ - ఊట్కూర్

మధ్యాహ్న భోజన కార్మికుల ఆర్థిక కష్టాలు రోజురోజుకు పెరుగుతున్నాయని, అప్పు చేసి మధ్యాహ్న భోజనం పిల్లలకు పెట్టే పరిస్థితి నెలకొంది. సకాలంలో రావలసిన గుడ్ల బిల్లులు గౌరవ వేతనం నాలుగైదు నెలలు అవుతున్న రాకపోవటంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి దాపురించిందని మధ్యాహ్న భోజన కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతినెల వేతనంతో పాటు మధ్యన భోజనం నిమిత్తం ఖర్చు చేసిన గుడ్లు తదితర బిల్లులు సకాలంలో అందితే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండించేందుకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఎలాంటి ఇబ్బందులు ఉండవని కార్మికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా 28 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు , 11 ప్రాథమి కోన్నత పాఠశాలలు, 8 ఉన్నత పాఠశాలలు పాఠశాలలు ఉన్నాయి. వీటిలో దాదాపు 5125 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఆయా ప్రభుత్వ పాఠశాలలో వంట ఏజెన్సీలు కొనసాగుతున్నారు. ఒక్కొక్క పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను బట్టి ఇద్దరు , ముగ్గురు చొప్పున మధ్యాహ్నం భోజన కార్మికులు పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. మధ్యాహ్న భోజన బిల్లులు, గౌరవ వేతనం నెలనెల రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందుల్లో కురుకుపోతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో బయట అప్పులు చేసి మధ్యాహ్న భోజనం వడ్డించి విద్యార్థులకు పెడుతున్న పరిస్థితి దాపురించిందని ఊట్కూర్ లోని మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాలలో వంటవండే నిర్వాహకులు పేర్కొం టు న్నారు. ఉట్కూర్ లోని మండలం పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాలలో మొత్తం 112 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. నవతెలంగాణ పాఠశాలను సందర్శించి వంట నిర్వాహకులు సుజాత, నర్సింగమ్మ పలకరించగా వారు పలు విషయాలు వెల్లడించారు. జూన్ నెల నుంచి కోడిగుడ్లకు సంబంధించి బిల్లులు రావటం లేదని, తమకు దాదాపు నాలుగు నెలల గౌర వేతనం చెల్లించాల్సింది ఉందని, అలాగే కూరగాయల బిల్లులు రావాల్సి ఉందని పేర్కొన్నారు.

ఎప్పటికప్పుడు పరిశీలన..

పాఠశాలలు వండించే మధ్యాహ్నం భోజనాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించి విద్యార్థులకు పెట్టడం జరుగుతుందని ఊట్కూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం పేర్కొన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం.. మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

సరుకులు ఇచ్చేందుకు దుకాణదారులు వెనుకంజ..

మధ్యాహ్న భోజనం వండించడానికి కావలసిన సరుకులు కిరాణం దుకాణంలో తీసుకుని రావడం జరుగుతుంది. తీసుకువచ్చిన సరుకుల బిల్లులు నెల నెల సకాలంలో అందించకపోవడంతో దుకాణదారులు సరుకులు ఇవ్వడంలో అప్పుడప్పుడు వెనుకంజన వేసే పరిస్థితి నెలకొందని వంట నిర్వాహకులు పేర్కొం టున్నారు. బిల్లులు, గౌరవేతనం ప్రతినెల నిర్వాహకులకు అందితే ఎలాంటి ఇబ్బందులు పడే పరిస్థితి లేకుండా సాఫీగా కొనసాగుతుందని నిర్వాహకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతి నెల బిల్లులతో పాటు గౌరవ వేతనం ఇవ్వాలని వంట ఏజెన్సీలు కోరుతున్నారు.



రోడ్డుపై.. రైతుల రాస్తారోకో



నవతెలంగాణ - నారాయణపేట

శనివారం వరకు కంది క్వింటాలకు రు.11వేల పైచిలుకు ధర పలికింది. సోమవారం వచ్చేసరికి కంది క్వింటాలుకు రూపాయలు 2,500 తగ్గించడం పై రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వివిధ రైతు సంఘాలు కొనుగోలుదారులు చర్చలు జరిపిన ను కొనుగోలుదారులు మార్కెట్లో ధరలు పడిపోవడంతో ధరలు దింపవలసి వచ్చిందని తేల్చడంతో రైతన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంఘాలు ఇందుకు ఒప్పుకోకపోవడంతో సోమవారం చర్చలు విఫలమయ్యాయి. ఈ విష యంపై



రైతులు మంగళవారం హైదరాబాద్ కు వెళ్లే రోడ్డు మార్కెట్ యార్డుకు లోపలికి వెళ్లే ద్వారం దగ్గర రైతన్నలు రాసారోకో చేపట్టి నిరసన తెలిపారు. వ్యాపారస్తులు కుమ్ముక్కై రైతుల నోట మట్టి కొడుతున్నారని ఆవేదన చెందారు. రైతులు తమకు న్యాయం జరిగే వరకూ రాస్తారోకో విరమించేది లేదని కలెక్టర్ వచ్చేవరకు తగ్గేది లేదని రైతులు బీస్మించుకొని కూర్చున్నారు. అన్నం పెట్టే రైతన్నను కన్నీటి పర్యం చేసిన ఏ ప్రభుత్వం కూడా ఎక్కువ రోజులు అధికారంలో ఉండదని అన్నారు. రైతులు రాస్తారోకో చేపట్టడంతో వాహనాలు రోడ్డుపై నిలిచి రాకపోకలకు ఇబ్బంది కలిగింది. వ్యాపారస్తులు రైతు సంఘాల నాయకులు రైతులతో కలిసి చర్చలు జరిపి రూ.250లు పెంచి ధర్నాను విరమింపజేశారు.

ఉపముఖ్యమంత్రికి వినతి



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ నియోజకవర్గం మక్తల్ టౌన్ , మక్తల్ మండలం, అమరచింత, ఆత్మకూరు మండలాల్లో విద్యుత్ అంతరాయం కల్గకుండా కావలసిన సదుపాయాల అంశంపై బడ్జెట్ కేటాయించాలని కోరిన మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహ రి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని కోరారు. మక్తల్ నియోజకవర్గం కేంద్రంతో పాటు మక్తల్ ,అమరచింత , ఆత్మకూరు మండలాల్లో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడినప్పుడు సామాన్య ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా, రైతులకు వ్యవసాయంకు నూతన ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ లైన్ వైర్లు, కరెంటు స్తంభాలకు దాదాపుగా రూ.19కోట్ల బడ్జెట్ కేటాయించాలని మంగళవారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని కలిసి కోరారు. మక్తల్ టౌన్ లో ప్రత్యేకంగా విద్యుత్ అంతరాయం లేకుండా టౌన్ 3 ఫీడర్ మంజూరుకు నిధులు కేటాయించాలని కోరినట్లు పేర్కొన్నారు. స్పందించిన ఉప ముఖ్యమంత్రి నిధులు మంజూరి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

బాలికపై వీధి కుక్కదాడి..

- తీవ్ర గాయం
- మెరుగైన చికిత్సల నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలింపు



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ పట్టణంలోని రాఘవేంద్ర కాలనీలో మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో గద్వాల పట్టణానికి చెందిన ఆరాధ్యను వీధి కుక్క కాటు వేయడంతో తీవ్ర రక్త గాయమైంది. ఈ సంఘటన కు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. గద్వాల పట్టణానికి చెందిన సారిక శేఖర్‌గౌడ్ దంపతులు తన కూతురుతో కలిసి పట్టణంలో రాఘవేంద్ర కాలనీలోని తన బంధువుల ఆనంద్‌గౌడ్ ఇంటి దగ్గరికి రావడం జరిగింది. తల్లిదండ్రులు బంధువులతో ఇంట్లో మాట్లాడుతుండగా చిన్నారి బాలిక ఇంటి ముందల ఉన్న వాకిట్లో ఆటాడుకుంటుండగా అటువైపు వచ్చిన వీధి కుక్క ఒక్కసారిగా బాలికపై దాడి చేసి కాటు వేయడం తో ఆ పాప ఎడమ కాలుకు తీవ్ర రక్త గాయమైంది. దీంతో కాలనీవాసులు వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స నిర్వహించిన అనంతరం మెరుగైన చికిత్సల నిమిత్తం మహబూబనగర్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.

ఎయిడ్స్ నియంత్రణపై విద్యార్థులకు అవగాహన

నవ తెలంగాణ - నారాయణపేట



డిసెంబర్ 17, 2024 మంగళవారం నారాయణపేట జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ఎయిడ్స్ కారకాలు - వ్యాప్తి నివారణకు అవలంబించాల్సిన జీవన మార్గాలు, ఆరోగ్యకరపు అలవాట్లు అనే అంశంపై జిల్లా కేంద్రంలోని సింగారం గేట్ వద్ద గల స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో పోస్టర్ మేకింగ్ కాంపిటీషన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని ఎయిడ్స్ నియంత్రణకు విభిన్నమైన ఆలోచనలతో పోస్టర్లను తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవింద రాజులు మాట్లాడుతూ విద్యార్థులు ఎయిడ్స్ లాంటి ప్రమాదకరమైన వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రజలను చైతన్యం చేసే విధంగా ఉండాలని సూచించారు. డీఆర్డీ పీడీ మొగులప్ప మాట్లాడుతూ విద్యార్థులకు సమాజంలో ప్రమాదకరమైన పరిస్థితులు వాటి కారణాలు పట్ల పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. డీఎస్ఓ భాను ప్రకాష్ మాట్లాడుతూ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు ఇక్కడ తెలుసుకున్న విషయాలన్నింటినీ పాఠశాలలోని విద్యార్థులతో పంచుకుని వారు కూడా అవగాహన కలిగేలా చూడాలన్నారు. ఏఎంఓ విద్యాసాగర్ మాట్లాడుతూ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ అభినందిస్తూ ఎయిడ్స్ వ్యాధి నివారణకి కారకాలను అందరూ తెలుసుకుని వాటిపట్ల జాగ్రత్తతో వ్యవహరించి సమాజంలో చైతన్యం పెరిగేలా విద్యార్థులు తమ తోటి వారికి కుటుంబాలకు తెలియజేసి ఆరోగ్యకర అలవాట్లను పెంపొందించుకోవాలని సూచించారు. ఎస్ఎస్‌కే మేనేజర్ కార్తీక్ కూడా విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. పోస్టర్ మేకింగ్ పోటీ నిర్వహణను సెక్టోరల్ అధికారి నాగార్జున రెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమ నిర్వహణలో కనకప్ప, వెంకటేష్, సంతోష్ మాణిక్యప్ప, వివిధ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో మొదటి బహుమతి సాధించిన బీ. శ్రావణి 9వ తరగతి జెడ్పీహెచ్ఎస్ గుడెబలూర్, ద్వితీయ బహుమతి కీర్తన 9వ తరగతి జెడ్పీహెచ్ఎస్ చిన్న పొర్లకు బహుమతులను ప్రదానం చేశారు.

ఉరేసుకొని.. వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ- క్రిష్ణా



మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన నారా యణపేట జిల్లా క్రిష్ణా మండలపరిధిలోని చెగుంట గ్రామ శివారులో మంగళ వారం చోటుచేసుకుంది. కృష్ణా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చెగు ంట గ్రామానికి చెందిన బసవరాజు (48) దీర్ఘకాలికంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని రోజు తాగి ఇంట్లో గొడవ పడేవాడని, అప్పుడప్పుడు ఇంట్లో చెప్పా పెట్టకుండాగా అక్కడక్కడకి వెళ్లే మరల తిరిగి వచ్చేవాడని పేర్కొన్నారు. సోమవారం రాత్రి తన పొలానికి వెళ్లి అక్కడున్న వేప చెట్టుకు ఉరేసుకున్నట్లు తెలిపినట్లు పేర్కొన్నారు. ఉదయాన్నే తమ కుటుంబస్తులు వెళ్లి చూడగా అప్ప టికే మృతి చెందడంతో, వెంటనే బసవరాజు కొడుకు గణేష్ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కృష్ణ ఎస్సై షేక్ మహ్మద్ నవీద్ తెలిపారు.

కార్మికులను అరెస్ట్ చేయడం సిగ్గుచేటు

- అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు భగవంతు, టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షులు భుట్టో



నవతెలంగాణ - మక్తల్

హైదరాబాదులోని ఇందిరాపార్క్ దగ్గర నుంచి ధర్నా చేయడానికి పర్మిషన్ ఇచ్చినా ప్రభుత్వం ధర్నాకు బయలుదేరుతున్న మక్తల్ ఊట్కూర్ గ్రామ పంచాయతీ కార్మికులను అరెస్ట్ చేయడం సిగ్గుచేటని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు భగవంతు, టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షులు భుట్టో మంగళవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తమది ప్రజా పాలన అని , ప్రజలు స్వేచ్ఛగా తమ హక్కులను నిరసన రూపంలో తెలియజేయవచ్చునని ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఎన్నో బహి రంగ సభలో మాట్లాడారని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల గొంతు నొక్క డం రైతులను అరెస్టు చేసి జైలుకు పంపడం అన్నం పెట్టే చేతులకు బేడీలు వేయడం విద్యార్థుల సమస్య పరిష్కరించాలని అసెంబ్లీ సాక్షిగా శాంతియుతంగా నిరసన తెలియజేసిన విద్యార్థి నాయకులను, విద్యార్థులను అక్రమ అరెస్టులను ప్రజాస్వామికవాదులు, ప్రజలు, కార్మికులు, మేధావులు ఖండించాలని పిలుపునిచ్చారు.

ఇంటిగ్రేటెడ్ కోర్టు కాంప్లెక్స్ ..
స్థలం పరిశీలించిన కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో ఇంటిగ్రేటెడ్ కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని కలెక్టర్ బీ.ఎం సంతోష్ పరిశీలించారు. మంగళవారం గద్వాల మండలంలోని పూడూర్ శివారులోని సర్వే నంబర్ 368లో ఇంటిగ్రేటెడ్ కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి కేటాయించిన 10 ఎకరాల స్థలాన్ని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రాజెక్ట్ యొక్క లోకేషన్ మ్యాప్‌ను పరిశీలించి, అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కోర్టు నిర్మాణానికి సంబంధించిన రెండు వర్గాల న్యాయవాదుల నుంచి సమస్యలు విన్నారు. కోర్టు కాంప్లెక్స్ నిర్మాణం కోసం ఎంపిక చేసిన స్థలం, గద్వాల-కర్నూల్ జాతీయ రహదారికి సమీపంలో ఉన్నట్లు గుర్తించారు. కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి సంబంధించి రహదారి కనెక్టివిటీని కూడా పరిశీలించి, ప్రధాన రహదారి నుంచి ఇక్కడికి మంచి రహదారి కనెక్టివిటీని నిర్మించవచ్చని పేర్కొన్నారు. రెండు ప్రదేశాలను పరిశీలించి, ప్రజల సంక్షేమాన్ని ప్రాధాన్యంగా ఉంచుకుని, కోర్టు నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మల్లికార్జున్,ఇరువర్గాల బార్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం సిగ్గుచేటు

- బీఆర్ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య





నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం సిగ్గుచేటని బీఆర్ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు.. లగచర్ల రైతులను జైల్లో నిర్బంధించాడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య ఆధ్వర్యంలో అయిజ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు జైల్లో ఉన్న పట్టించుకోవా అని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. తెలంగాణలో లారీరాజ్యం.. లూటీ రాజ్యం నడుస్తుం దని అన్నారు. లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టి వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైలులో నిర్బంధించడం తగదన్నారు. రైతన్న చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరంకుశ, అణచివేత వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పై తిట్లు-దేవుళ్ళ మీద ఒట్టులు -హామీలకు తూట్లు తప్పా ఆయన చేసింది ఏమీ లేదని అన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను గాలికి వదిలేశారని, ఇప్పటికే 53 మంది విద్యార్థులను పొట్టన పెట్టుకు న్నారని అన్నారు. అరాచక, దుర్మార్గ, నికృష్టమైన ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, చేయని తప్పునకు, తమ భూమి తమకే ఉండాలని కోరుకున్నందుకు, తమ భూమిని ప్రభుత్వం గుంజుకుంటుంటే ప్రతిఘటించిన పాపానికి కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గిరిజన, దళిత, బలహీన వర్గాల రైతులను జైల్లో పెట్టిన నికృష్ట కాంగ్రెస్ ప్రభుత్వం అని దుయ్యబట్టారు. తమ భూములు ఇవ్వబోమంటే వారి పై అప్రజాస్వామికంగా కేసులు పెట్టి, వారిని థర్డ్ డిగ్రీ టార్చర్‌కు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాక్ఫ్ బోర్డు మాజీ సభ్యులు జమాలుద్దీన్, బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్, టీందాస్, నాగేంద్ర , బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షుడు మత్తాలి, టౌన్ అధ్యక్షుడు మాల వీరేష్, మాజీ అధ్యక్షుడు కురువ వీరేష్ ఉపాధ్యక్షుడు బైనపల్లి మైబు, రాజు, రంగన్న, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - గట్టు

లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ నాయకులు మంగళవారం డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ అరాచక, దుర్మార్గ, నికృష్టమైన ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు.. గద్వాల్ నియోజకవర్గ గట్టు మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ భూమి తమకే ఉండాలని కోరుకున్నందుకు,తమ భూమిని ప్రభుత్వం గుంజుకుంటుంటే ప్రతిఘటించిన పాపానికి కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గిరిజన, దళిత, బలహీన వర్గాల రైతులను జైల్లో పెట్టిన నికృష్టపు ప్రభుత్వం రేవంత్‌రెడ్డిదని ఎద్దేవా చేశారు. అప్రజాస్వామికంగా కేసులు పెట్టి, వారిని థర్డ్ డిగ్రీ టార్చర్‌కు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అంగడి బస్వరాజు, మోనేష్, జయసింహ రెడ్డి, నూర్ పాషా, వెంకటేష్, శేఖర్ నాయుడు, ఎస్.రాము, కొళాయి భాస్కర్, రాయపురం వీరేష్, రోళ్లి కృష్ణ, గంగిమాన్ దొడ్డి నరసింహులు, పరుష రాముడు, సిద్ధు, కంగారు తిమ్మప్ప, బాసు గోపాల్, సామేలు, బాసు బోజ్జయ్య నాయుడు, రవి, ఆంజనేయులు, శివ, కృష్ణ, పవన్, పాండు, తిమ్మరాజు, మధు, రవి గౌడ్, తిమ్మప్ప, నల్లగట్ట రాము, రాజ్ గోపాల్, తిమ్మప్ప, మునప్ప, కరప్ప , పరుశరాముడు, నరసింహులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కొల్లూరు మండలంగా ఏర్పాటుకు..
ప్రతిపాదించిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు

- తులసి రాంనాయక్



నవతెలంగాణ - నవాబ్ పేట

కొల్లూరును మండలంగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అసెంబ్లీలో కోరడంతో మాజీ ఎంపీటీసీ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ తులసి రాం నాయక్ కొల్లూరు పరిసర గ్రామాల నాయ కుల తరపున మంగళవారం ధన్యవాదాలు తెలిపారు. ఇందుకు రెవెన్యూ మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించారని పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు అనంతరం దీనిపై పరిశీ లిస్తామని హామీ ఇచ్చారని త్వరలో తమ కళ నేరవేరబోతోందని హర్షం వ్యక్తం చేశారు. గతంలో కొల్లూరును మండలం చేయాలని పలు రకాల ఆందోళనకు దిగిన సందర్భంగా నేడు ఆ కృషి ఫలితంగా ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి కొల్లూరును కొత్త మండలం గా ఏర్పాటు చేయాలని అనురుద్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారని ఈ ప్రయత్నం ఫలిస్తే కొల్లూరు పరిసర గ్రామాల ప్రజలు ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డికి రుణపడి ఉంటారని అన్నారు.

లెగచర్ల రైతులను అరెస్టుకు నిరసనగా.. అంబేద్కర్ విగ్రహానికి వినతి

వనపర్తిరూరల్ : కొడంగల్ లెగచర్ల రైతులను అతి కిరాతకంగా అరెస్టు చేసి జైల్లో నిర్బంధించి హింసలకు గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ నాయకులు వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు పల్సర్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అతి కిరాతకంగా అరెస్టు చేసి జైల్లో నిర్బంధించి హింసలకు గురి చేస్తున్నారని అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ పోరాడి సాధించిన హక్కులను కాల రాస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను పాటిస్తుం దని అన్నారు. ముఖ్యమంత్రి మాత్రం తన సొంత బంధువుల కోసం ఫార్మాసిటీ నిర్మించి కోట్ల రూపాయలను సంపాదించు కోవచ్చు కాని రైతులు ప్రశ్నిస్తే మాత్రం ఈ విధంగా చేస్తారని ఇదెక్కడి పాలనని ప్రశ్నించారు. అతి కిరాతకంగా చంపిన హంతకులను 24 గంటల్లోనే బెయిల్ పై బయటకు పంపిస్తున్నారని, మరి దేశానికి అన్నం పెట్టే రైతన్నలను అతికిరాతకగా 35 రోజులపాటు జైల్లో ఉంచి నిర్బంధించి చిత్రహింసలకు గురిచేస్తున్నారని అన్నారు. రైతులను కాపాడవలసిన ప్రభుత్వం వారిని ఈ విధంగా హింసించడం దారుణమని, ఇప్పటికైనా కళ్లు తెరిచి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ బీ. లక్ష్మయ్య , మార్కెట్ డైరెక్టర్ విజయకుమార్, పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం పరుజ్యోతి ,ఉపాధ్యక్షులు నీల స్వామి, మున్సిపల్ కౌన్సిలర్ బండారు కృష్ణ, పెండెం నాగన్న యాదవ్, ప్రేమ్నాథరెడ్డి ,శాంతి రమేష్ తదితరులు ఉన్నారు .

లగచర్ల రైతన్నలను కాపాడాలని..
అంబేద్కర్ విగ్రహానికి వినతి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

బీఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామారావు ఆదేశాల మేరకు.. మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినత పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలపై జరుగుతున్న అరాచకాలను, అణిచివేతల నుంచి, ముఖ్యమంత్రి అరాచకాల నుంచి లగచర్ల రైతన్నలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు డాక్టర్ కురువ విజయ్‌కుమార్, నాగర్‌దొడ్డివెంకట్రాములు, బాసు హనుమంతునాయుడు పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తోందని, అన్నిటికంటే ముఖ్యంగా దళిత, గిరిజనులు ఈ ప్రభుత్వ వ్యతిరేక చర్యల వల్ల తీవ్రంగా అణిచివేతకు గురవుతున్నారన్నారు. పేద , దళిత, గిరిజన రైతులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములను కాంగ్రెస్ ప్రభుత్వం బలవంతంగా లాక్కొని వారిని రోడ్డున పడేసే కుట్ర చేస్తోందని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ వ్యవహరిస్తున్న విధానాలకు ఈ ప్రభుత్వానికి బుద్ధి రావాలని, మీరు బుద్ధి చెప్పాలని వేడుకున్నట్లు తెలిపారు.ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్ లోని లగచర్లలో పేద రైతన్నల భూములను బలవంతంగా లాక్కునేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని, ఒకసారి ఫార్మా విలేజ్ అని, మరోసారి ఇండస్ట్రియల్ కారిడార్ అని, మాయమాటలు చెప్తూ ఏదోలాగా రైతన్నల భూములను లాక్కొని అదానికి, తన అల్లుడికి అప్పజెప్పాలని కుట్ర చేస్తున్నారన్నారు. తమ భూములను ఇవ్వమని, తమ జీవనాధారాన్ని లాక్కోవద్దని ప్రభుత్వానికి పది నెలలుగా అక్కడి రైతులు విజ్ఞప్తి చేస్తున్నా పట్టించుకోకుండా, నిరంకుశంగా, పాశవికంగా రైతన్నలపై కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాలను సృష్టిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు పోలీసులు లగచర్ల రైతులపై చేసిన థర్డ్ డిగ్రీ టార్చర్ ను మీ దృష్టికి తెస్తున్నామని పేర్కొన్నారు. అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా రైతన్నలను జైలులో పెట్టి, రైతన్న చేతులకు బేడీలు వేసిన రాజ్యాంగ వ్యతిరేక చర్యలను, పోలీసుల అణిచివేతను వేధింపుల నుంచి వారిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని, రైతన్నల కుటుంబాలను వేధించడం హింసించడం ఆపివేయాలని డిమాండ్ చేస్తూ ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి సద్బుద్ధిని ప్రసాదించాలని కోరారు. ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలని భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మోనేష్, టవర్ మఖ్బూల్, ప్రతాప్ రెడ్డి, బీచుపల్లి, నీలిపల్లి నర్సింలు, రమేష్, రాము, రవి తదితరులు పాల్గొన్నారు.


ఉత్తర్వులను రద్దు చేయండి : బీఆర్ఎస్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా కోర్టుకు పూడురు శివారు స్థలాన్ని కేటాయిస్తు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో గద్వాల ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కురువ విజయ్ కుమార్, నాగర్ దొడ్డి వెంకట్రాములు, బాసు హనుమంతు, మాజీ జడ్పీటీసీ బాసు శ్యా మల, మోనేష్, అంగడి బస్వరాజ్ నేతలతో కలసి బార్ అసోసియేషన్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఆర్ రఘురాం రెడ్డి, ఖాజ మైనుద్దీన్ లకు వినతిపత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రభుత్వ హాయంలోనే స్థల సేకరణ, నిధుల కేటాయింపు జరిగిందని పేర్కొన్నారు. ఈ రోజు మెజారిటీ న్యాయవాదులు ఆ స్థలం వద్దని తీర్మానం చేసి విధులు బహిష్కరణ చేపట్టిన నేపథ్యంలో పార్టీలో ఈ విషయమై చర్చించడం జరిగిందన్నారు. తాము కూడా ప్రజలు, కక్షిదారుల కోణంలో ఆలోచించి న్యాయవాదులు చేస్తున్న ఆందోళన న్యాయబద్ధమై నదిగా భావిస్తున్నామన్నారు. పూడురు వద్ద కేటాయించిన స్థలం రక్షణ, రవాణా, భద్రత పరంగా అనుకూలం కాదన్నారు. జములమ్మ ఉత్స వాలతో ఏర్పడే ట్రాఫిక్ సమస్యతో అందరూ ఇబ్బందులకు లోన వుతారన్నారు. న్యాయవాదుల కోరిక మేరకు.. పీజేపీ కాలనీలోనే కోర్టు సముదాయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని అన్నారు. ప్రధానమైన మూడు వ్యవస్థలు ఒకే చోట ఉండడంతో అధికారులకు కూడా అనుకూలంగా ఉండి సమయం ఆదా అవుతుందని అన్నారు. రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే తక్షణమే కలగజేసుకుని సమస్యను పరిష్కరించాలని భారత రాష్ట్ర సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు సుధాకర్, శ్రీకా ంత్, సంఘం సురేష్, రాజశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, విష్ణు వర్ధన్‌రెడ్డి, మన్సూర్, విజయ్ కుమార్, ఇక్బాల్‌పాషా, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



నవ తెలంగాణ - ఊట్కూర్

మక్తల్ నియోజకవర్గంలోని ఆత్మకూర్ , మక్తల్ కేంద్రాలను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో మక్తల్ నియోజకవర్గం శాసన సభ్యులు వాకిటి శ్రీహరి ప్రస్తావించడం పట్ల కాంగ్రెస్ నాయకులు మంగళవారం హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే ప్రస్తావించడంతో మంత్రి పొంగిలేటి శ్రీనివాస్‌రెడ్డి సానుకూలంగా స్పందించిన శుభ సందర్భంగా మక్తల్ నియోజకవర్గం శాసన సభ్యులు వాకిటి శ్రీహరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఊట్కూర్ మండల అధ్యక్షులు విఘ్నేశ్వర్ రెడ్డి , యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోరం మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



నవతెలంగాణ - మక్తల్

మక్తల్లోని పడమటి ఆంజనేయస్వామి జాతర కార్యక్రమం విజయవంతం కావడం పట్ల మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఇంతటి మహత్తర కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన మున్సిపల్ శాఖ, పోలీసు శాఖ, నీటి పారుదల శాఖ, విద్యుత్ శాఖ, వైద్యారోగ్య శాఖ, రవాణా శాఖ, రెవిన్యూ శాఖ, దేవాదాయ శాఖ, ఇతర శాఖల అధికారులు, ధార్మిక సంస్థల ప్రతినిధులు, ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడి యా సోదరులకు, స్వచ్ఛంద సేవా కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అఖిల పక్ష నాయకులు, కార్యకర్తలు, జాతర విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా శిక్షణ పూర్తి చేసిన పేద నిరుద్యోగులై అర్హులైన, ట్రెండ్ అయిన మైనారిటీ మహిళలకు ఇందిరమ్మ " మహిళా శక్తి పథకం" కింద ఉచిత గృహ కుట్టు మిషన్లను అందజేస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం. పీ. రమేష్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మైనారిటీ మహిళ దరఖాస్తుదారులు తమ దరఖాస్తు ఫారంలను వెబ్ సైట్ tgobmms.cgg.gov.in ఈనెల 31వ తేదీ వరకు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5:30 వరకు ఆన్‌లైన్ ద్వారా స్వీకరించబడతాయని, ఆన్‌లైన్ దరఖాస్తు సమర్పించిన తర్వాత ఒక సెట్ దరఖాస్తు హార్డ్ కాపీ, అవసరమైన పత్రాలను జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయానికి సమర్పించాలని తెలిపారు. ముస్లింలు, సిక్కులు. బౌద్ధులు, జైనులు, పార్సీలు, విడాకులు పొందిన వారు, వితంతువులు, అనాథలు, ఒంటరి మహిళలకు ప్రాధా న్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. తెల్ల రేషన్ కార్డు, దరఖాస్తు వయోపరిమితి 18 నుంచి 55 సంవ త్సరాలు (ఆధార్ కార్డు/ ఓటర్ ఐడీ కార్డు) కల వారు, వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు కంటే తక్కువ ఉండాలని, ప్రభుత్వం ద్వారా టీజీ ఎంఎఫ్‌సీ టైలరింగ్ కోర్సులో శిక్షణ ధ్రువీకరణ పత్రం ఈ పథకానికి అర్హులని తెలిపారు.

శిక్షణ పొందిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలి పారు. గత ఐదు సంవత్స రాలుగా టీహెచ్ఎంఎఫ్‌సీ నుంచి ఆర్థిక సహాయం పొందలేదని దరఖా స్తుదారుడు స్వీయ ప్రకటన ఇవ్వాలనీ, మిగితా వివ రాలకు సెల్ నెంబర్ 70130 32567ను సంప్రదించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

పోలింగ్ కేంద్రాల తుది జబిత విడుదల



నవ తెలంగాణ - ఊట్కూర్

గ్రామ పంచాయతీల పోలింగ్ కేంద్రాల తుది జాబితాను మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో ధనంజయ గౌడ్ విడుదల చేశారు. మండలంలోని మొత్తం 23 గ్రామపంచాయతీలు ఉండగా 220 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటికి సంబంధించిన పోలింగ్ కేంద్రాల తుది జాబితాను విడుదల చేశారు . ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, ఆయా గ్రామాల పంచాయతీల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా తలసాని అనిల్ రెడ్డి

- కాంగ్రెస్ మండల నాయకులు



నవతెలంగాణ - ఊరుకొండ

అనారోగ్యంతో అర్ధాంతరంగా అర్ధాంతరంగా మృతి చెందిన ఎంతోమంది బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించి జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్‌రెడ్డి అండగా నిలబడుతున్నారని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. మంగళవారం ఊరు కొండ మండలంలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన బండికంటి అంతమ్మ(60) అనారోగ్యంతో బాధ పడుతూ మృతి చెందింది. మరణించిన విషయం కాంగ్రెస్ మండల నాయకులు శ్రీధర్ రెడ్డి ద్వారా తెలుసుకున్న జనహృదయనేత.. జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని తమ ప్రగాఢ సంతాపం తెలిపి 5వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా మండలంలోని బాల్యలోక్య తండా గ్రామానికి చెందిన కేతావత్ లచ్య నాయక్(55) అనారోగ్యంతో మృతి చెందారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర నాయకులు జననేత జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్‌రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటయ్య, నాయకులు వంగూరు నరేష్, అల్లాజి, శేఖర్, తిరుపతి, మహేష్, కరీం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు యం రవి, హనుమంతు, యం లక్ష్మణ్, రవి, లక్ష్మణ్, కేతావత్ లక్ష్మణ్, కేతావత్ గోపాల్, మూడావత్ టాఖ్య, తిరుపతి, ఎస్.రవి పాల్గొన్నారు.

పోస్టాఫీస్‌ను సందర్శించిన ..
మైనార్టీ గురుకుల విద్యార్థులు



నవతెలంగాణ-అచ్చంపేట

పట్టణంలోని మైనార్టీ గురుకుల విద్యార్థులు స్థానిక పోస్ట్ ఆఫీస్‌ను మంగళవారం సందర్శించారు. ప్రిన్సిపాల్ యాదగిరి మాట్లాడుతూ క్షేత్రస్థాయి పర్యటన ద్వారా విద్యార్థులు చాలా నేర్చుకుంటారని తెలిపారు. పాఠ్యాంశంలో భాగంగా పాఠశాలలోని 5, 6వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి స్థానిక తపాలా కార్యాలయంను సందర్శించారు. ఈ సందర్భంగా తపాలా కార్యాలయం అధికారులు కార్యాలయం ప్రాముఖ్యత గురించి, అందిస్తున్న బీమా సౌకర్యాలు, మనీ పొదుపు వంటి తదితర సేవలపై అవగాహన కల్పించారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకం, కేంద్ర ప్రభుత్వం తపాల కార్యా లయం ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మనోహర్ రెడ్డి, షహనాజ్ సుల్తానా, ఆశా బేగం, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పెన్షనర్స్ దినోత్సవం



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని పరిధిలోని పాలెంలో విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘ భవనంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది ఇందులో భాగంగా పెన్షనర్ల పితామహుడు డీకే నకార నివాళులు అర్పించారు. నకార సేవలను పాలెంశాఖ విశ్రాంత ఉద్యోగుల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాలకిష్టయ్య, గాడి సురేందర్ కొనియాడారు. అనంతరం సీనియర్ విశ్రాంత ఉద్యోగి పెంటయ్య దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ ఖాదర్ వందన సమర్పణ గావించారు. విశ్రాంత ఉద్యోగులు శారదా, కొండమ్మ, సత్యమ్మ, హస్సన్, ధర్మరాజు సింగ్, అబ్దుల్ ఘని, శాంతయ్య పాల్గొన్నారు.


ట్రాక్టర్ ,బొలెరో వాహనం ఢీ..
వ్యక్తి మృతి



నవతెలంగాణ - అచ్చంపేట

ట్రాక్టర్ బులెరో వాహనం ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. వివరాల ప్రకారం బల్మూరు మండలం బాణాల గ్రామానికి చెందిన నాగేష్ కుటుంబం అమ్రాబాద్ మండలంలోని బీకే తిరుమలాపురంలోని ఎల్లమ్మ దేవాలయం దర్శనానికి వెళ్లారు. కార్యక్రమం అనంతరం తిరిగి వస్తున్న సందర్భంలో పట్టణ శివారులోని ఎదురుగా వస్తున్న పత్తి ట్రాక్టర్‌ను ఢీ కొట్టాడు. ప్రమాదంలో నగేష్ మృతి చెందాడు. పొద్దస్తమానం కుటుంబ సభ్యులతో కలిసిమెలిసి ఉన్న వ్యక్తి ప్రమాదంలో చనిపోవడంతో కుటుంబ సభ్యుల రోదన ఆసుపత్రి ఆవరణలో పలువురిని కంటనీరు పెట్టించింది. నగేష్‌కు భార్యతో పాటు పిల్లలు ఉన్నారు.

ఘనంగా మనోహర్ జన్మదినం



నవతెలంగాణ - కోడేరు

మండల కేంద్రానికి చెందిన వడ్డెవాడ రామ్‌లక్ష్మణ్ కుమారుడు మనోహర్ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు దూరెడ్డి బ్రదర్స్ సురేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి హాజరై మనోహర్‌ను దీవించారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రానికి చెందిన పలువురు నాయకులు హాజరై మనోహర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి దీవించారు.



విద్యామంత్రిని నియమించాలి

- పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యాశాఖకు మంత్రిని నియమించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీసులు వారిని అడ్డుకుని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏండ్లు గడుస్తున్నా విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయడం లేదని విమర్శించారు. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని కోరారు. విద్యారంగానికి 30 శాతం నిధులను కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి నరసింహారావు, ఎస్ అనిల్, ఎమ్ నరేందర్, భాస్కర్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు కాంపాటి పృథ్వీ, సాయి, కోశాధికారి సురేష్, రాష్ట్ర నాయకులు వి వెంకటేష్, రాకేష్, సీతారాం, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

విమానాల్లో నకిలీ బాంబు బెదిరింపులకు

- రూ. 1 కోటి జరిమానా, ప్రయాణాలపై నిషేధం : కేంద్రం కొత్త నిబంధనలు



న్యూఢిల్లీ : విమానాల్లో నకిలీ బాంబు బెదిరింపు నేరాలపై కేంద్రం కొరడా ఝులిపించింది. ఈ నేరాలకు పాల్పడే వారికి రూ. 1 కోటి వరకూ జరిమానా విధించే విధంగా ఎయిర్ క్రాఫ్ట్ (సెక్యూరిటీ) రూల్స్ 2023ను సవరించింది. 'ఎయిర్ క్రాఫ్ట్, ఏరో డ్రోమ్, పౌరవిమానం యొక్క భద్రత, రక్షణకు హాని కలిగించే విధంగా తప్పుడు సమాచారాన్ని సృష్టించడం, వ్యాప్తి చేయడం శిక్షార్హమైనది' పేర్కొంది. సాధారణ ప్రజలు, ప్రయాణీకులు, విమాన సిబ్బంది, క్షేత్రస్థాయి సిబ్బందిలో భయాందోళనలు కలిగించడం, పౌర విమాన కార్యకలాపాలకు అంతరాయం కలిగించడం కూడా శిక్షార్హమైన నేరాలుగా స్పష్టం చేసింది. అలాగే కొత్తగా పొందుపర్చిన నిబంధన 29ఎ ప్రకారం, ఇలాంటి వ్యక్తులకు లేదా సమూహాలకు విమాన ప్రయాణం నిషేధం విధించే అధికారాన్ని డైరక్టర్ జనరల్‌కు కట్టబెట్టింది. ఈ మేరకు ఈ నెల 16న కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ ఒక గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఇటీవల కాలంలో విమానాలకు బాంబు బెదిరింపులు ఎక్కువ అవుతున్న నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. పార్లమెంట్‌లో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం ఈ ఏడాది జనవరి 1 నుంచి నవంబర్ 14 వరకూ విమానయాన సంస్థలకు మొత్తంగా 999 నకిలీ బాంబు బెదిరింపులు వచ్చాయి. కేవలం అక్టోబర్ నెలలో 666 బెదిరింపులు వచ్చాయి. అయితే వీటిలో ఇప్పటి వరకూ ఇద్దర్ని మాత్రమే పోలీసులు అదుపులోకి తీసుకోగలిగారు. ఇందుకు ఇప్పటి వరకూ ఉన్న నిబంధనలే కారణమని పోలీసులు వివరణ ఇస్తున్నారు.

మహీంద్రా ఎలక్ట్రిక్ ఆరిజిన్ ఎస్ యూవీల్లో డాల్బీ అట్మాస్

నవతెలంగాణ - హైదరాబాద్

లీనమయ్యే వినోద అనుభవాల్లో అగ్రగామిగా ఉన్న డాల్బీ లేబొరేటరీస్ సహకారంతో తన ఎలక్ట్రిక్ ఆరిజిన్ ఎసయూవీలు - 'బీఈ 6' మరియు 'ఎక్స్ఈవీ 9ఈ'లో డాల్బీ అట్మాస్ ను అందుబాటులోకి తీసుకువస్తున్నామని మహీంద్ర ప్రకటించింది. రెండు బ్రాండ్ల మధ్య ఈ సంచలనాత్మక సహకారం సరికొత్త మైలురాయిని నెలకొల్పగా, డాల్బీ అట్మాసన్ను ఎలక్ట్రిక్ ఆరిజిన్ ఎసువిలలో అందుబాటులోకి తీసుకువచ్చిన మొదటి భారతీయ వాహన తయారీ సంస్థగా మహీంద్రా నిలిచింది. వినియోగదారులు బీఈ 6, ఎక్స్ఈవీ 9ఈలో ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్తో అనుసంధానమై ఉన్న గానా ద్వారా తమకు ఇష్టమైన పాటలను డాల్బీ అట్మాస్ లో ఆస్వాదిం చవచ్చు. డాల్బీ అట్మాస్ బీఈ 6, ఎక్స్ ఈవీ 9ఈ పరిమితుల్లో అసమానమైన శ్రవణ అనుభవాన్ని అందిస్తుంది. అదే విధంగా ఆ అనుభవాన్ని సోనిక్ స్టూడియో అనుభవంగా మారుస్తుందని డాల్బీ లేబొరేటరీస్ సీనియర్ డైరెక్టర్, కమర్షియల్ పార్టనర్షిప్స్- కరణ్ గ్రోవర్ పేర్కొన్నారు.

దుబాయ్ లో పండుగ సీజన్ 2024

నవతెలంగాణ - హైదరాబాద్

శీతాకాలం కోసం ప్రత్యామ్నాయ వండర్ ల్యాండ్ గా ప్రసిద్ధి చెందిన దుబాయ్ ప్రత్యేకమైన పండుగ కార్యక్రమాలతో పాటు అనేక రకాల వసతి మరియు భోజన ఎంపికలను అందిస్తుంది. బహుమతుల కోసం షాపింగ్ చేసినా, ఐకానిక్ ల్యాండ్మార్గాలను అన్వేషించినా, బీచ్ రోజులు గడిపినా లేదా ఎడారి మాయాజాలాన్ని ఆస్వాదించినా, దుబాయ్ లో పండుగ సీజన్ మరపురాని అనుభూతిని కలిగిస్తుంది. సందర్శకులు ఎండ వాతావరణంతో పాటు వారికి ఇష్టమైన అన్ని పండుగలను ఆస్వాదించవచ్చు. ముఖ్యంగా, దుబాయ్ లోని అనేక హోటళ్లు, రెస్టారెంట్లు పండుగ సీజన్లో ప్రత్యేక మెనులను అందిస్తాయి. రోస్ట్ టర్కీలు, మిన్స్ పైస్, యూల్ లాగ్లు, సొగసైన సెట్టింగ్ లో ఇతర సాంప్రదాయ ట్రీట్లతో సహా క్లాసిక్ ఫేవరెట్లతో భోజన ప్రియులను ఆకట్టుకుంటాయి. దుబాయ్ షాపింగ్ ఫెస్టివల్ 30వ ఎడిషన్ 6 డిసెంబర్ 2024 నుండి 12 జనవరి 2025 వరకు జరుగుతుంది. ఈ 38- రోజుల పండుగలో ఇతర ముఖ్యాంశాలు డ్రోన్ ప్రదర్శనలు, బాణసంచా ప్రదర్శనలు, లైట్ ఆర్ట్ ఇన్స్టాలేషన్లు ఎన్నో కనువిందు చేస్తాయి.

విజయవంతంగా సాగిన హెచ్సీఎల్ సైక్లోథాన్ హైదరాబాద్

నవతెలంగాణ - హైదరాబాద్

ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న హెచ్సీఎల్ సైక్లోథాన్ హైదరాబాద్ మొదటి ఎడిషన్ 1,266 మంది పురుషులు, 224 మంది మహిళలతో కలిపి 1,500 మందికి పైగా సైక్లిస్టుల ఉత్సాహభరితమైన ఆనందోత్సాహాల మధ్య ఔటర్ రింగ్ రోడ్లో విజయవంతంగా ముగిసింది. తెలంగాణ ప్రభుత్వం సహకారంతో, భారతీయ సైక్లింగ్ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ హై-ఎనర్జీ ఈవెంట్కు హెచ్సీఎల్ గ్రూప్ నుంచి ముఖ్య ప్రతినిధులు, సుందర్ మహాలింగం, అధ్యక్షుడు-స్ట్రాటజీ, హెచ్సీఎల్ గ్రూప్న రజత్ చందోలియా, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్, బ్రాండ్ స్ట్రాటజీ హెడ్, హెచ్సీఎల్ గ్రూపీ హెచ్సీఎల్ టెక్ డిజిటల్ బిజినెస్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ మరియు గ్లోబల్ హెడ్ పవన్ వాడపల్లిబీ హెచ్సీఎల్ టెక్ ఎవిపి శివ ప్రసాద్, హెచ్సీఎల్ టెక్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ నిర్మలా దాట్ల, సీఎఫ్ఎస్ఐ డైరెక్టర్ వీఎన్ సింగ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో పాల్గొన్నవారు కోకాపేట్ కూడలి నుంచి కొల్లూరు జంక్షన్ వరకు సుందరమైన 23 కిమీ మార్గంలో పలు లూప్లలో సైకిల్ తొక్కారు.

ఎన్ సిఇఆర్ టితో ఫ్లిప్కార్ట్ భాగస్వామ్యం

నవతెలంగాణ - హైదరాబాద్

భారతదేశంలోని స్వదేశీ ఇ-కామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్కార్ట్, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్సిఇఆర్టీ)తో ఒక ప్రతిష్టాత్మక అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. ఈ భాగస్వా మ్యం ద్వారా దేశవ్యాప్తంగా ఎన్సిఇఆర్ ప్రచురణల సరసమైన, సౌకర్యవంతమైన లభ్యతను నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యంగా టైర్ 2 మరియు టైర్ 3 నగరాల్లోని విద్యార్థులు, అభ్యాసకులకు ఫ్లిప్కార్ట్ విస్తృతమైన పరిధిపై ఆధారపడి వీటిని అందించడం చేయనున్నారు. ఈ భాగస్వామ్యం కింద, ఫ్లిప్కార్ట్ తన ఆన్లైన్ మార్కెట్ ప్లేస్ ద్వారా ఎన్సిఇఆరి ప్రచురణల విక్రయం, పంపిణీని సులభతరం చేస్తుంది, ఎన్సిఇఆరిచే నియమించబడిన అధీకృత అమ్మకందారుల ద్వారా ఎక్కువ లభ్యతను నిర్ధారిస్తుంది. విద్యకు అవకాశాలను ప్రజాస్వామీకరించడం, దేశవ్యాప్తంగా సమ్మిళిత అభ్యాస అవకాశాలను ప్రోత్సహించాలనే భారత ప్రభుత్వ మిషన్ను సంపూర్ణం చేయడం లక్ష్యంగా అవగాహన ఒప్పందం (ఎంఓయు) భాగస్వామ్యం చేసుకోంది.

నయా ఉదారవాదాన్ని నిరోధించే సాధనం

బహుళ ధృవ ప్రపంచ నిర్మాణమే లక్ష్యం : 20ఏండ్ల అల్బా-టీసీపీ ప్రస్థానం..



బహుళ ధృవ ప్రపంచ నిర్మాణమే లక్ష్యంగా అల్బా-టీపీసీ (బొలివారియన్ అలయన్స్ ఫర్ ది పీపుల్స్ ఆఫ్ అవర్ అమెరికా-పీపుల్స్ ట్రేడ్ (టియటీ) ఏర్పడింది. ఇది ప్రజల కోసం వారి ప్రయోజనాల కోసం ఏర్పడిన కూటమి మాత్రమే, అంతేకానీ ఆధిపత్య రాజకీయ, ఆర్థిక సంపన్నుల కోసం ఏర్పడింది కాదని అల్బా-టీసీపీ కార్యదర్శి జార్జి అరెజా వ్యాఖ్యానించారు. మరే అంతర్జాతీయ సంస్థ మాదిరిగా కాకుండా ఈ సంస్థ నిర్దిష్ట కార్యాచరణ ద్వారా తన ప్రధాన లక్ష్యాలను నెరవేరుస్తోంది, విజయాలను సాధిస్తోంది. ప్రజలు, వారి సంక్షేమం ఈ సంస్థ కీలక లక్ష్యంగా వుంది. ప్రపంచంలో మరే కూటమి ఈ రీతిన లేదు. పెట్టుబడిదారీవాదానికి, నయా ఉదారవాదానికి కచ్చితమైన ప్రత్యామ్నాయ ప్రతిపాదనే ఈ కూటమి అని వెనిజులా అధ్యక్షుడు చావెజ్ చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాల్సి వుంది.

ఈ ప్రాంతీయ సమగ్ర యంత్రాంగం ఏర్పడి ఇప్పటికి 20ఏళ్లు పూర్తయ్యాయి. "మనందరం సమైక్యంగా వుండాలన్న భావనను అర్థం చేసుకోలేకపోతే ఏ దేశాలైనా అవి ఎంత పెద్దవైనా సరే స్వతంత్రంగా, సంపద్వంతంగా వుండలేవు. బహుళ ధృవ ప్రపంచానికి ఇది చాలా అవశ్యం. లాటిన్ అమెరికా, కరేబియన్ దేశాలు కలిపితే అత్యంత శక్తివంతమైన ధృవాల్లో ఒకటిగా వుంటాయి." అని అరెజా వ్యాఖ్యానించారు. అప్పటి క్యూబా అధ్యక్షుడు ఫైడెల్ కాస్ట్రో, వెనిజులా అధ్యక్షుడు హ్యూగో చావెజ్‌లు సంయుక్త డిక్లరేషన్‌పై సంతకాలు చేయడం ద్వారా 2004 డిసెంబరు 14న అల్బా-టిసిపిని క్యూబా రాజధాని హవానాలో ఏర్పాటైంది. పది సభ్య దేశాలు కాగా, నాలుగు దేశాలు ప్రత్యేక అతిథి దేశాలుగా వున్నాయి. ఈ సందర్భంగా అరెజా ఒక సందేశం విడుదల చేశారు. ఈ 20ఏళ్ళ కాలంలో ఈ కూటమిలోని సభ్య దేశాలైన వెనిజులా, బొలీవియా, ఈక్వెడార్, హోండురాస్, నికరాగ్వా, క్యూబాలు సామ్రాజ్యవాద శక్తుల కుట్రలు, కుతంత్రాలకు బలయ్యాయి. సామ్రాజ్యవాద దేశాల ఆంక్షలు, జోక్యందారీ విధానాలతో ఈనాటికీ అనేక ఇక్కట్లు పడుతున్నాయని ఆ సందేశం పేర్కొంది. అల్బా-టిసిపి 20వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక టెలివిజన్ కార్యక్రమంలో అరెజా మాట్లాడారు. బహుళ ధృవ ప్రపంచాన్ని మరింత సంఘటితం చేసేందుకు ప్రజలకు ఈ సంస్థ మార్గాన్ని సుగమం చేసిందన్నారు.

మరింత మెరుగైన పంథాను మానవాళి ఎంపిక చేసుకోగలదని అల్బా-టీసీపీ దృఢంగా విశ్వసిస్తుందని చెప్పారు. మన ప్రజలకు అంతిమ లక్ష్యం బహుళ ధృవ ప్రపంచ ఏర్పాటేనని స్పష్టం చేస్తోందన్నారు. ప్రజల సుఖ సంతోషాల కోసం అవసరమైన రాజకీయ, ఆర్థిక శక్తి సామర్థ్యాలను మనం సముపార్జించుకోవాల్సి వుందన్నారు. గాజాలో, లెబనాన్‌లో ఇజ్రాయిల్ మారణహోమాన్ని, ఊచకోతను వెంటనే ఖండించిన అంతర్జాతీయ సంస్థ అల్బా-టీసీపీనే అని అరెజా చెప్పారు.

శాశ్వత అతిథిగా పాలస్తీనా

20ఏళ్ళ ప్రస్థానానికి గుర్తుగా సామాజిక ఉద్యమాలు, రాజకీయ పార్టీలు, దేశాధినేతలందరూ కారకస్‌లో ఈ నెల 154న సమావేశమయ్యారు. వెనిజులా అధ్యక్షుడు నికొలస్ మదురో సారథ్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రత్యామ్నాయ అభివృద్ధి పంథాలను కోరుకుంటున్న దేశాల మధ్య సంఘీభావం ప్రాముఖ్యతను ఈ సమావేశం నొక్కి చెప్పింది. సామ్రాజ్యవాద దాడులకు వ్యతిరేకంగా పోరాడే ప్రజల మధ్య ఎలాంటి హద్దులు లేని సమైక్యత, సంఘీభావం అవశ్యమని స్పష్టం చేసింది. పాలస్తీనాను కూడా సోదర దేశంగా తమలో చేర్చుకున్నట్లు ప్రస్తుత సమావేశంలో ప్రకటించారు. శాశ్వత అతిథిగా చేర్చారు. ఈ మేరకు ఒక తీర్మానం ఆమోదించారు. పాలస్తీనియన్ల ఊచకోతను వారు తీవ్రంగా ఖండించారు. అక్రమంగా భూభాగాలను ఇజ్రాయిల్ ఆక్రమించుకోవడాన్ని తీవ్రంగా నిరసించారు. ఈ సందర్భంగా పాలస్తీనా వ్యవహారాల సలహాదారు రియాద్ అల్ మల్కి మాట్లాడుతూ, న్యాయం పక్షాన నిలుచున్న వారిని చరిత్ర ఎన్నటికీ గుర్తుంచుకుంటుందని వ్యాఖ్యానించారు.చివరగా మరింత సమాన అవకాశాలు కల ప్రపంచం కోసం జరిపే పోరాటంలో అల్బా-టీసీపీ చారిత్రక ప్రాధాన్యతను ప్రముఖంగా తెలియచేస్తూ సభ్య దేశాలు సంయుక్త డిక్లరేషన్‌పై సంతకాలు చేశాయి. సమగ్ర అభివృద్ధి, సామాజిక సమానత్వానికి హామీ కల్పించడం, నాణ్యత గల జీవితాన్ని అందించడం, స్వాతంత్ర్యం, స్వయం నిర్ణయాధికారం, ప్రజల గుర్తింపునకు హామీ కల్పించేందుకు దోహదపడడం అల్బా-టీసీపీ వ్యవస్థాపక లక్ష్యాలని ఆ సంస్థ అధికార వెబ్‌సైట్ పేర్కొంది.



మంచుకురిసే వేళలో.. హిమగడ్డలా జలపాతాలు..

బారాముల్లా: శీతాకాలంలో చలి చంపేస్తోంది. ఉష్ణోగ్రతలు సున్నా కంటే తక్కువ (మైనస్)డిగ్రీలకు పడిపోతోంది. శ్రీనగర్‌లో కనిష్ఠ ఉష్ణోగ్రత మైనస్ 5.3 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. ఓ వైపు మంచు..మరోవైపు కాశ్మీర్ లోయలో చలిగాలులు తీవ్రమవుతున్నాయి. జలపాతాలు కాస్త హిమగడ్డల్లా మారిపోతున్నాయి. ఉత్తర కాశ్మీర్‌లోని బారాముల్లా జిల్లాలోని టాంగ్‌మార్గ్ వద్ద ఘనీభవించిన డ్రంగ్ జలపాతం పర్యాటకులను ఆకర్షిస్తోంది. గడ్డకట్టిన జలపాతాలు..ఫౌంటెన్లను చూడటానికి పర్యాటకులు భారీగా తరలివస్తున్నారు.

సీఆర్టీలను రెగ్యులరైజ్ చేయండి

గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శికి ఎస్టీయూటీఎస్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆయా ఐటీడీఏ ప్రాంతాల్లో వివిధ పాఠశాలల్లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ రెసిడెంట్ టీచర్స్ (సీఆర్టీ)లను రెగ్యులరైజ్ చేయాలని ఎస్టీయూటీఎస్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎ శరత్‌ను మంగళవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం పర్వత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి సదానందంగౌడ్ కలిసి వినతిపత్రం సమర్పించారు. రెగ్యులరైజ్ అయ్యేంతవరకు మినిమమ్ బేసిక్ పే ఇవ్వాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ విభాగంలో సుమారుగా రెండు వేల మంది సీఆర్టీలు ఏండ్ల తరబడి పనిచేస్తున్నారని తెలిపారు. వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈనెల 16 నుంచి నిరవధిక మెరుపు సమ్మె చేస్తున్నారని పేర్కొన్నారు. వారికి పనికి తగిన వేతనం లభించడం లేదనీ, ఉద్యోగ భద్రత లేకపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారని వివరించారు. వారి సేవలకు గాను ప్రభుత్వ, విద్యా శాఖ నియామకాల్లో వెయిటేజ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల మొదటి తేదీన వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూటీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జుట్టు గజేందర్ పాల్గొన్నారు

సంఘటిత ఉద్యమాలే సమస్యలను పరిష్కరిస్తాయి

- టాప్ర ఉపాధ్యక్షులు యు.ఆంజనేయులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉద్యోగ, పెన్షనర్ల సంఘాలు సంఘటితంగా ఉద్యమాలు చేస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలంగాణ ఆల్ పెన్షనర్లు, రిటైర్డ్ పర్సన్ల సంఘం (టాప్ర) రాష్ట్ర ఉపాధ్యక్షులు యు ఆంజనేయులు అన్నారు. జీఎస్ నకారా సుప్రీం కోర్టులో పెన్షనర్ల సమస్యల విషయంలో చారిత్రాత్మక తీర్పుని సాధించిన రోజు డిసెంబర్ 17ని జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని జరుపుతారని చెప్పారు.

పెన్షనర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని టాప్ర రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంజనేయులు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో టాప్ర ప్రధాన కార్యదర్శి పి కృష్ణమూర్తి, నాయకులు నాగేశ్వర్ రావు, ఎంఎస్ రెడ్డి, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె వెంకటేశ్, రామచంద్ర, ఎస్ సోమయ్య, ఎం జనార్ధన్ రెడ్డి, సి కమలకుమారి, కృష్ణారావు, జి అశోక్, కృష్ణమోహన్, కొండల్ రావు, రామకృష్ణ, కె రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లిబియాలో రాజకీయ ప్రతిష్టంభన పరిష్కారానికి

ఐక్యరాజ్యసమితి కొత్త ప్రయత్నాలు



లిబియాలోని ఐక్యరాజ్యసమితి మిషన్ సమస్యలను పరిష్కరించడానికి, చాలా కాలంగా ఆలస్యమైన ఎన్నికలను నిర్వహించడానికి కొత్తగా చొరవను తీసుకుంది. దశాబ్దం క్రితం నాటో మద్దతుతో జరిగిన తిరుగుబాటు మాజీ నాయకుడు ముయమ్మర్ గడాఫీని పదవీచ్యుతుడిని చేసినప్పటి నుంచి ఆ ఉత్తర ఆఫ్రికా దేశం పోటీ ప్రభుత్వాల అరాచకంతో ఛిన్నాభిన్నమైంది. ఐక్యరాజ్యసమితి మిషన్ తాత్కాలిక అధిపతి, లిబియాకు డిప్యూటీ ప్రత్యేక రాయబారి స్టెఫానీ ఖౌరీ సోమవారం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో జరిగిన సమావేశంలో ఈ ప్రకటన చేశారు. "ఎన్నికల చట్టంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించడానికి, సాధారణ ఎన్నికలు నిర్వహించడానికి, లిబియన్లందరికీ ఒకే ప్రభుత్వానికి మార్గం సుగమం చేయడానికి ఐక్యరాజ్యసమితి మిషన్ ఒక సలహా కమిటీని ఏర్పాటు చేయాలని భావిస్తోంది" అని ఆమె పేర్కొంది. సమయానుకూల లిబియా నిపుణుల కమిటీ నిర్ణయాలు తీసుకోవడానికి సంభాషణల సమూహం కాదని, లిబియా నిర్ణయాధికారులు తదుపరి దశలో పరిగణించవలసిన ఎంపికలను రూపొందించేదని ఖౌరీ స్పష్టం చేశారు. 2011లో గడాఫీ పదవీచ్యుతి, ఉరిశిక్ష తర్వాత లిబియా బలహీనపడింది. ప్రత్యర్థి వర్గాలు ఒకప్పటి సంపన్న దేశంలోని వివిధ ప్రాంతాలను నియంత్రిస్తున్నాయి. ప్రత్యర్థి అధికారులు రాజధాని ట్రిపోలి, తూర్పు నగరం బెంఘాజీలో ఉన్నారు. వారిని ఏకం చేయడానికి అనేక ప్రయత్నాలు జరిగాయి, కానీ అవన్నీ విఫలమయ్యాయి. అభ్యర్థుల అర్హత, నియమాలపై భిన్నాభిప్రాయాల కారణంగా, ఫలితాలను ధవీకరించడానికి సంబంధించిన వాటితో సహా, డిసెంబర్ 2021లో జరగాల్సిన ఎన్నికలు చివరి నిమిషంలో రద్దు చేయబడ్డాయి. ప్రధాన మంత్రి అబ్దుల్ హమీద్ అల్- ద్బీబా నేతత్వంలోని తాత్కాలిక జాతీయ ఐక్యత ప్రభుత్వం (జీఎన్‌యూ) ఎన్నికలకు సిద్ధం కావడానికి ఐక్యరాజ్యసమితి మద్దతుతో కూడిన ప్రక్రియలో భాగంగా ఏర్పాటు చేయబడింది. లిబియా పార్లమెంట్ ఇకపై తాత్కాలిక జాతీయ ఐక్యత ప్రభుత్వ చట్టబద్ధతను గుర్తించదు. కానీ ఎన్నికలు విజయవంతంగా జరిగినప్పుడు మాత్రమే అధికారాన్ని వారసుడికి అప్పగిస్తానని ద్బీబా చెప్పారు.

పరిష్కరించబడని రాజకీయ సమస్యలు, లిబియా జాతీయ ఐక్యత, ప్రాదేశిక సమగ్రతకు ప్రమాదకారులుగా ఉన్నాయని, చమురు సంపన్న దేశ పరివర్తన నిర్మాణాన్ని బలహీనపరుస్తున్నాయని సోమవారంనాడు ఖౌరీ హెచ్చరించారు. ఇటీవలి వారాల్లో, మిషన్ చొరవలోని ప్రధాన అంశాలను లిబియా, ప్రాంతీయ, అంతర్జాతీయ భాగస్వాములతో చర్చించానని ఆమె జోడించారు. ఆదివారం రాత్రి, లిబియన్లతో రాజకీయ ప్రతిష్టంభనను అధిగమించడానికి తమ ప్రణాళికను వివరించానని ఐక్యరాజ్యసమితి మిషన్ తాత్కాలిక అధిపతి చెప్పారు. ఎన్నికలకు దారితీయని ప్రణాళికలను పునరావతం చేసినందుకు లిబియా ప్రజలకు క్షమాపణ చెప్పాలని దీనికి ప్రతిస్పందనగా, ఐక్యరాజ్యసమితిలో లిబియా శాశ్వత ప్రతినిధి, ట్రిపోలిలో అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న తాహెర్ ఎల్-సోన్నీ భద్రతా మండలి సభ్యులను కోరారు. మిగిలిన విభేదాలను అధిగమించడానికి జాతీయ స్థాయిలో చర్చించటమే ఉత్తమ మార్గమని, తద్వారా మాత్రమే సార్వత్రిక ఎన్నికలను వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి ఏకాభిప్రాయాన్ని సాధించగలం అని రాయబారి పేర్కొన్నారు.

మళ్లీ తీవ్రమైన ఢిల్లీ వాయు కాలుష్యం

న్యూఢిల్లీ : మంగళవారం నాటికి ఢిల్లీలో వాయు కాలుష్యం మళ్లీ తీవ్రతరమయింది. 400 మార్కును దాటి 'తీవ్రమైన కేటగిరి'లోకి పడిపోయింది. కమీషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ (సిఎక్యూఎం) గణాంకాల ప్రకారం మంగళవారం ఉదయం 7 గంటలకు ఢిల్లీ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఎక్యూఐ) 421గా ఉంది. ఆనంద్ విహార్, అశోక్ విహార్, బవానా, జహంగీర్‌పూర్, అలీపూర్‌తో సహా అనేక ప్రాంతాల్లో ఎక్యూఐ 400 నుంచి 470గా ఉంది. దీని ప్రకారం ఢిల్లీలో గాలి నాణ్యతను 'వెరీ పూర్' కేటగిరిలో సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (సిపిసిబి) వర్గీకరించింది. మరోవైపు ఢిల్లీలోని కనిష్ట ఉష్ణోగ్రత 5 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయిందని భారత వాతావరణ విభాగం వెల్లడించింది.

పెళ్లి రోజున వధువులు అందంగా కనిపించేందుకు యాస్మిన్ కరాచీవాలా ఐదు చిట్కాలు

నవతెలంగాణ - హైదరాబాద్

ప్రతి వధువు తమ పెళ్లి రోజున అందంగా కనిపించాలని కోరుకుంటుంది. దాని కోసం పరితపిస్తుంది. అయితే, పెళ్లి రోజు కోసం చేసే ప్రణాళిక, షాపింగ్ మరియు ఆహ్వానాలు వంటి అంతులేని పనుల మధ్య ఆరోగ్యం మరియు ఫిట్‌నెస్ వంటివి తరచుగా వెనుకబడి పోతుంటాయి. ఫిట్‌నెస్ కోచ్ మరియు పిలాట్స్ నిపుణురాలు యాస్మిన్ కరాచీవాలా, వధువులు ఆత్మవిశ్వాసంతో మరియు ప్రకాశవంతంగా ఉండేందుకు ఈ ఐదు చిట్కాలను అందిస్తున్నారు. కాలిఫోర్నియా బాదంపప్పులను తెలివిగా తినండి: తెలివిగా తినడం అంటే భోజనం మానేయడం లేదా క్రాష్ డైటింగ్ చేయడం కాదు. బదులుగా, అవసరమైన పోషకాలతో సమృద్ధిగా ఉండే సమతుల్య ఆహారం కోసం లక్ష్యంగా పెట్టుకోండి. వ్యాయామం కీలకం: వధువు కావడం అంటే నిరంతరం ఎక్కడికో ఒక చోటకు వెళ్తూనే వుంటారు మరియు వ్యాయామం చేయడానికి సమయం లేనట్లు అనిపించవచ్చు. హైడ్రేషన్ అవసరం: వధువులు తరచుగా త్రాగునీటిని పట్టించుకోరు, ముఖ్యంగా శీతాకాలంలో దాహం తక్కువగా ఉన్నప్పుడు! నీరు సరిగా త్రాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. శ్వాస మరియు కదలిక ద్వారా ఒత్తిడిని నిర్వహించండి: వివాహ సన్నాహాలు ఒత్తిడికి దారితీయవచ్చు, కానీ దానిని సమర్థవంతంగా నిర్వహించడం చాలా ముఖ్యం. బుద్ధిపూర్వక శ్వాస మరియు తేలికపాటి యోగా వంటి అభ్యాసాలను చేర్చడం వలన మనస్సు ప్రశాంతంగా ఉంటుంది మరియు ఆక్సిజన్ ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది, విశ్రాంతి భావనను ప్రోత్సహిస్తుంది. విశ్రాంతి మరియు పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇవ్వండి: కాబోయే వధువుకు సరిగా నిద్ర పట్టదు. విశ్రాంతి అనేది మీ శరీరం కోలుకోవడం, మరమ్మతులు చేసుకోవడం మరియు పునరుజ్జీవనం పొందడానికి అవసరం.

అంతర్జాతీయ గీతా మహోత్సవంతో మధ్యప్రదేశ్ గిన్నిస్ రికార్డ్

నవతెలంగాణ - హైదరాబాద్

సంస్కృతి సంప్రదాయాలతో పాటు ఆధ్యాత్మికతకు అత్యంత విలువను ఇస్తూ మధ్యప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కార్యక్రమం అంతర్జాతీయ గీతా మహోత్సవం. భోపాల్లో అట్టహాసంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏకకాలంలో ఒకేసారి ఎక్కువమంది భగవద్గీతను చదవడం ద్వారా గిన్నిస్ ప్రపంచ రికార్డును నెలకొల్పారు. భగవద్గీత కాలాతీత బోధనలను ప్రోత్సహించడం, మధ్యప్రదేశ్ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గిన్నిస్ ప్రపంచ రికార్డును నెలకొల్పడం అనేది సాధారణం విషయం కాదు. ఎంతోమంది ఆహోరాత్రులు కష్టపడితేనే ఇలాంటి రికార్డులు నెలకొల్పడం సాధ్యం అవుతుంది. ఇక ఈ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధన కోసం ఈవెంట్ లు మరియు రికార్డ్-సెట్టింగ్ కార్యక్రమాలకు ప్రఖ్యాత కన్సల్టెంట్ నిశ్చల్ బరోట్ నాయకత్వంలో నిర్వహించారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 3,721 మంది పాల్గొని భగవద్గీత నుండి శ్లోకాలు పఠించారు.

అందుబాటులోకి కేంబ్రిడ్జ్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ అండ్ అసెస్మెంట్

నవతెలంగాణ - హైదరాబాద్

ప్రపంచ వేదికపై పోటీతత్వానికి అవసరమైన భవిష్యత్తు నైపుణ్యాలతో అభ్యాసకులను సన్నద్ధం చేసేందుకు, కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ అండ్ అసెస్మెంట్ ఇటీవల తన ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ అండ్ అసెస్మెంట్ ప్రోగ్రామ్ను ప్రారంభించింది. ఈ ప్రోగ్రామ్ 1-8 తరగతుల విద్యార్థులకు సంపూర్ణ ఆంగ్ల భాషా అభ్యాస అనుభవాన్ని అందించేలా రూపుదిద్దారు. ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ అండ్ అసెస్మెంట్ (ఐఎల్) కేంబ్రిడ్జ్ క్లైమేట్ క్వెస్ట్, యంగ్ పయనీర్స్ వంటి ఇతర కేంబ్రిడ్జ్ ఫ్యూచర్ స్కిల్స్ ఇనిషియేటివ్లలో చేరింది. ఇవి ప్రపంచీకరణకు గురైన విశ్వంలో నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు అభ్యాసకులను సన్నద్ధం చేస్తాయి. నూతన ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ అండ్ అసెస్మెంట్ ప్రోగ్రామ్, జాతీయ (ఎన్సీఆర్ 2022-23), అంతర్జాతీయ (సీఈఎస్ఆర్) ప్రమాణాలను కలిగి ఉంది. ఇది 1-8 తరగతుల విద్యార్థులకు సమ్మిళిత ఆంగ్ల భాషా అభ్యాస అనుభవాన్ని అందిస్తుంది. ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ అండ్ అసెస్మెంట్ లెర్నింగ్ ప్రయాణాన్ని నమోదు చేస్తుంది. ఇది అభ్యాసం మూల్యాంకనం నుంచి అభ్యాసం కోసం మూల్యాంకనం వైపు దృష్టిని మారుస్తుంది.

టొయోటా కిర్లోస్కర్ ఆధ్వర్యంలో గ్రామీణ కస్టమర్ కనెక్ట్ కార్యక్రమం

నవతెలంగాణ - హైదరాబాద్

కస్టమర్ రీచ్ మరియు కనెక్షన్ని పెంపొందించాలనే తమ నిబద్ధతకు అనుగుణంగా, టొయోటా కిర్లోస్కర్ మోటర్, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న దాని అధీకృత డీలర్ల సహకారంతో 'తెలంగాణ గ్రామీణ మహోత్సవ్'ను నిర్వహించింది. డిసెంబర్ 13 నుండి 15, 2024 వరకు జరిగిన మూడు రోజుల కార్యక్రమం, తెలంగాణ ప్రాంతంలోని ప్రముఖ ప్రదేశాలలో సౌలభ్యం, యాక్సెసిబిలిటీని నిర్ధారిస్తూ టొయోటా సమగ్రమైన ఉత్పత్తులు, సేవలను వినియోగదారులకు చేరువ చేస్తుంది. హర్ష టొయోటా, కాకతీయ టొయోటా, మోడీ టొయోటా, ఫార్చ్యూన్ టొయోటాలతో నిర్వహించిన ఈ కార్యక్రమం మహబూబ్నగర్, మహబూబాబాద్, జనగాం, చేవెళ్ల వంటి ప్రముఖ ప్రదేశాలలో జరుగుతోంది. తెలంగాణ గ్రామీణ మహోత్సవ్ వినియోగదారులకు అమ్మకాలు, సర్వీస్ (టొయోటా సర్వీస్ ఎక్స్ప్రెస్ ఆఫర్ కార్ సర్వీస్), యూజ్డ్ కార్ సొల్యూషన్లు (కార్ ఎక్స్చేంజ్ ఆఫర్లు), వాహనాలతో పాటు రూ 10,000 వరకు ప్రత్యేక స్పాట్ బుకింగ్ ప్రయోజనాలతో కూడిన సమగ్ర అనుభవాన్ని అందించడానికి రూపొందింది.